


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 22-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 140 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కనీస మద్దతు ధర కోరుతూ

## కిసాన్ భారీ ర్యాలీ



### నాసిక్ నుంచి ముంబయి వరకు రైతుల ర్యాలీ

ముంబయి: కనీస మద్దతు ధర, రుణమాఫీ కోరుతూ మహారాష్ట్ర రైతులు మరోసారి రోడ్డు ఎక్కారు. కిసాన్ ర్యాలీ పేరుతో నాసిక్ నుంచి ముంబయి వరకు 180కి.మీ మేర రైతులు ర్యాలీ నిర్వహించనున్నారు. గతంలో భాజపా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయకపోవడంతో తాము మరోసారి ర్యాలీ బాట పట్టినట్లు రైతు సంఘాలు వెల్లడించాయి. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ గత రాత్రి మహారాష్ట్ర ప్రభుత్వంతో రైతు సంఘాలు జరిపిన చర్చలు తరువాయి 2లో..

## అభివృద్ధి పనులపై చర్చ

### ఎంపీ కవితతో సన్ ఫౌండేషన్ ఎండీ సమావేశం



హైదరాబాద్ : నిజామాబాద్ టీఆర్ఎస్ ఎంపీ కవితతో సన్ ఫౌండేషన్ ఎండీ కావేరి మారన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో సన్ ఫౌండేషన్ దత్తత గ్రామం పోతంగల్‌లో అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ఈ ఐదేళ్లలో కేంద్రం నుంచి అన్ని రకాలుగా నిధులు తెచ్చేందుకు కృషి చేశాను. ఒక ఎంపీకి ఏడాదికి రూ. 5 కోట్ల నిధులు మాత్రమే వస్తాయి. ఈ నిధులను మెరుగైన కార్యక్రమాల కోసం ఐదేళ్లు ఉపయోగించడం జరిగింది. బీహెచ్ఈఎల్ నుంచి రూ. 7 కోట్లు, సింగరేణి తరువాయి 2లో..

### పుల్వామా ఘటనపై కాంగ్రెస్‌వి

## నీచ రాజకీయాలు

**ఏపీకి 90 శాతం హామీలను నెరవేర్చాం .. భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా**



రాజమహేంద్రవరం: పుల్వామా ఉగ్రదాడిని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయాలని చూస్తోందని భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విమర్శించారు. సైనికులకు తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఏపీకి 90 శాతం విభజన చట్టంలోని అంశాలను నెరవేర్చామని, తాము నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఖర్చు చేయడంలేదని ఆరోపించారు. రాజమహేంద్రవరంలో బుధవారం అమిత్ షా పర్యటించారు. తొలుత క్వారీ మార్కెట్ సెంటర్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం లాలాచెరువు వద్ద ఉభయగోదావరి జిల్లాల పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు.

ఇటీవల పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నా. అమరులైన జవాన్లకు ఈ వేదిక నుంచి నివాళులు అర్పిస్తున్నా. ఈ ఐదేళ్లలో దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం. భారత సైనికులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉగ్రదాడిని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయాలని చూస్తోంది. చంద్రబాబుకు పాకిస్థాన్ ప్రధానిపై భరోసా ఉంది గానీ, మన ప్రధానిపై లేదు. రాజకీయాలకు కూడా హద్దు ఉండాలి. సైనికుల్లో ఆత్మస్థైర్యం నింపేలా మోదీ వ్యవహరిస్తున్నారు అని అమిత్‌షా అన్నారు.

**రాష్ట్రానికి ఎంతో చేశాం..**

చంద్రబాబు దిల్లీ, కోల్‌కతా వెళ్లి ధర్నాలు చేశారు. ఆయన ధర్నా చేయాల్సింది వారి పార్టీ ముందే. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌తో తెలంగాణలో ప్రచారం చేస్తూ..మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి, పోలవరానికి మేం నిధులు ఇచ్చినప్పటికీ వాటిని ఇక్కడి ప్రభుత్వం చేయకుండా భారీ అవినీతికి పాల్పడింది. విభజన చట్టంలోని అంశాలను 90 శాతం నెరవేర్చాం. ఐదేళ్లలో 20 ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి కేంద్రం ఇచ్చింది. రాజమహేంద్రవరం విమానాశ్రయానికి రూ.180 కోట్లు ఇచ్చాం. గెయిల్, హెచ్‌పీసీఎల్ లక్ష కోట్ల రూపాయలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టింది. కోస్తా ప్రాంతంలో రూ.55,475 కోట్లు కేంద్రం ఖర్చు చేస్తోంది అని అన్నారు. అమరావతి, తరువాయి 2లో..

## ‘పెద్దాయన’కు దక్కిన అరుదైన గౌరవం



- కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సనపల సీతారామాంజనేయులు
- కళింగ అభివృద్ధికి కృషి చేస్తా

విశాఖ సిటీః రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన కళింగ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సనపల సీతారామాంజనేయులును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సనపల సీతారామాంజ నేయులు గ్రేటర్ విశాఖ 39వ వార్డు ప్రాంతానికి చెందిన వ్యక్తి. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉన్న ఆయన విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ, అన్న ఎన్టీఆర్‌కు ప్రియశిష్యుడు. నేటి తరం నాయకులకు రాజకీయ కురువృద్ధుడు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే “పెద్దాయనా” అని గౌరవంగా (ఇష్టంగా) పిలుచుకుంటారు. స్థానికులు ఎస్ఎస్ఆర్ ఆంజనేయులుగా గౌరవిస్తుంటారు. మూడు పర్యాయాలుగా తెలుగుదేశం పార్టీ తరపున విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ నుండి కార్పొరేటర్‌గా తరువాయి 2లో..

### విద్యుత్తు ఉత్పాదనతో పాటు

## నిల్వసామర్థ్యం సవాలు

**విద్యుత్తు రంగంపై జాతీయ సదస్సులో గీతం అధ్యక్షుడు శ్రీభరత్**



విశాఖ సిటీః దేశంలో పారిశ్రామిక, ప్రజా అవసరాలకు విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో వివిధ మార్గాల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును నిల్వచేయడం అంత ముఖ్యము, దేశం ఎదుర్కొంటున్న పెను సవాలు అని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు.

భారత దేశ విద్యుత్తు రంగం ‘అవసరాలు -సవాళ్ళు’ అనే అంశం పై తరువాయి 2లో..




### పీఎఫ్‌పై వడ్డీ 8.65శాతం

దిల్లీ: భవిష్యనిధి (పీఎఫ్) డిపాజిట్లపై 2018-19 సంవత్సరానికి గానూ వడ్డీరేటును 8.65 శాతానికి పెంచుతూ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి సంతోష్ గాంగ్వర్ వెల్లడించారు. గురువారం జరిగిన ఈపీఎఫ్‌వో కేంద్ర ధర్మకర్తల మండలి సమావేశంలో వడ్డీరేటును పెంచేందుకు సభ్యులు ఆమోదం తెలిపినట్లు గాంగ్వర్ తెలిపారు. ఈ ప్రతిపాదనను త్వరలోనే ఆర్థిక మంత్రికి పంపించనున్నట్లు తెలిపారు. ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిన తర్వాతే చందాదారుల ఖాతాల్లో జమ అవుతుంది.

2017-18 సంవత్సరానికి పీఎఫ్ వడ్డీరేటును ఐదేళ్ల కనిష్ఠానికి తగ్గించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 8.55శాతం వడ్డీనే ఇస్తున్నారు. అంతకుముందు 2016-17 తరువాయి 2లో..

## విలువలు, విశ్వసనీయత లేని పార్టీ టీడీపీ

### వైకాపా అధికార ప్రతినిధి సీ. రామచంద్రయ్య



హైదరాబాద్ : అధికార తెలుగుదేశం పార్టీ కనీస విలువలు, విశ్వసనీయత లేకుండా పాలిస్తోందని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎద్దేవా చేశారు. వైకాపాలోకి వలసలు రావడాన్ని బాబు జీర్ణించుకోలేకున్నారని తరువాయి 2లో..



# ప్రపంచానికే వెలుగును పంచిన భాష తెలుగు - డాక్టర్ డివిజి శంకరరావు



విజయనగరం : ప్రపంచానికే వెలుగును పంచిన భాష తెలుగు అని ప్రముఖ సాహితీవేత్త, పార్లమెంటు మాజీ సభ్యులు డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శారదా విద్యాపీఠ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాషను, సంస్కృతిని ముందుతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఇంటింటా తెలుగు దీపం వెలిగి కాంతులు ప్రసరించాలని అన్నారు. జాతి భవితకు, భాష మనుగడకు, అమ్మభాషకు పిల్లలే ఆశాదీపాలని, చిన్న వయస్సునుండి మాతృభాష ఆవశ్యకతను తెలపాలని అన్నారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి, రాష్ట్రప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, విజయనగరంకు చెందిన భైరవభట్ల అన్నపూర్ణాదేవి( దేవీ ప్రకాశమ్మలకు ) 2019 సంవత్సరానికి గాను తెలుగు భాషా సేవాపురస్కారాలను సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కురామకృష్ణలతో కలసి డాక్టర్ డివిజి శంకరరావు, డాక్టర్ గాడిప్రసాద్‌లు ప్రదానం గావించారు. ఈ సమావేశంలో సమితి సహాయకార్యదర్శి కాగుపాటి నారాయణమూర్తి, సలహాదారు సుభద్రాదేవి, చివుకుల శ్రీలక్ష్మి, గురజాడ ఇందిర, భైరవభట్ల నరసింహం, ఆదిత్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలపై

# కలెక్టరును కలిసిన ఎమ్మెల్యే పంచకర్ల



అచ్యుతాపురం : సెజ్ ,ఆర్ ఆర్ కాలనీ నిర్వాసితుల సమస్యలపై జిల్లా రూరల్ టిడిపి అధ్యక్షులు ,యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురవారం జిల్లా కలెక్టరు కె భాస్కర్ ,జాయింట్ కలెక్టరు జి సృజనను కలెక్టరు కార్యాలయంలో కలిసారు .ఎమ్మెల్యే పంచకర్ల కలెక్టరుతో నిర్వాసితుల సమస్యలపై, సెజ్ ,ఆర్ ఆర్ కాలనీలలో సదుపాయాలు పై చర్చించారు .

పంచకర్ల తో సెజ్ కాలనీ అభివృద్ధి కమిటి చైర్మన్ బైలపూడి రామదాసు, చిప్పాడ మాజీ సర్పంచ్ రెడ్డి శ్రీను ,లాలం రాజు , తుమ్మల రాజు , లాలం రమణ, నీరుకొండ నరసింగరావు తదితరులు ఉన్నారు.

## డీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

# దళితులపై వ్యాఖ్యలు సరికాదు




మాట్లాడుతున్న డిహెచ్‌పిఎస్ నాయకులు

కోటవురట్ల : టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా డిహెచ్‌పిఎస్ ఆధ్వ ర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు దళితుల ఓట్లతో ఎన్నికైన చింతమనేని అదే దళితులను అవమానించడం బాధాకరమన్నారు. ఈ వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చింతమనేని ప్రభాకర్ తన మాట తీరు ప్రవర్తనను మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

దీనిపై ఎస్సీ, ఎస్టీ కమీషన్ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు ఎన్.నూకరాజు, ఎం.త్రిమూర్తులు, ఎం.అనిల్, బి.సత్తిబాబు, బి.లోవరాజు పాల్గొన్నారు.

## భీమిలి డివిజన్‌లో

# కమ్యూనిటీ హాల్ ప్రారంభం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ భీమిలి డివిజన్ లో ఉన్న బోయవీది, రెల్లివీది, తోటవీది, క్రిష్ణ కోలని, గొల్లపాలెంలలో వున్న సుమారు కోటి ముప్పయి రెండు లక్షల అరవై ఐదు వేల రూపాయులతో నిర్మించిన కమ్యూ నిటీ భవనాలను గురువారం భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల.విజయబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గంటా.నూకరాజు, ప్రదాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్,గాడు సన్యాసి నాయుడు, పి.యోగి ఎం.సంజీవ్,అప్పికొండ నూకరాజు కనకల. అప్పలనాయుడు, అప్పా రావు, నాగరాజు, వి.పోతురాజు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా సైకిళ్లు

రోలుగుంటః మండలంలోని 9వ తరగతి విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయడానికి విద్యాశాఖాధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టిసారించి ఆయా శాఖలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంత బాలికలు విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న బాలికలకు సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో 360 మంది బాలికలు 9వ తరగతి చదువుతున్నారు. వీలైనంత మేరకు ఎన్నికలు కోడ్ రాకముందే సైకిళ్లు పంపిణీ చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు పది రోజుల క్రితం సైకిళ్ల విడిభాగాలతో స్టాకును రోలుగుంట హైస్కూల్‌కు చేర్చారు.

## మోదీకి పుల్వామా కంటే పబ్లిసిటీ షూటింగ్ ముఖ్యమా?

### కాంగ్రెస్ ఫైర్

న్యూఢిల్లీః పుల్వామా ఉగ్రదాడిలో 40 మందికిపైగా సీఆర్పీఎఫ్ జవాన్లు హతమైన ఘటనపై ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ యుద్ధ విరామానికి తెరదించింది. ప్రధాని నరేంద్రమోదీపై విమర్శలు సంధించింది. దాడి జరిగిన సమయంలో ప్రధాని నోదీ కార్బెట్ నేషనల్ పార్కులో ప్రచార చిత్రం షుటింగ్‌లో ఉన్నారని, ఘోరమైన దాడి జరిగిందని తెలిసినా కూడా ఆయన తాపీగా షుటింగ్ ముగించుకుని ఢిల్లీకి తిరిగివచ్చారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ అధికారదాహంతో రాజధర్మాన్ని విస్మరించారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన పత్రికల్లో వచ్చిన కొన్ని వార్తలను ప్రస్తావించారు. 3.10కి దాడి జరిగితే కాంగ్రెస్ 5.15కు స్పందించిందని సూర్జేవాలా తెలిపారు. కానీ కుహనా జాతీయవాది అయిన ప్రధాని మాత్రం చానల్ సిబ్బందితో తన నౌకావిహారాలు కొనసాగించారని అన్నారు. దేశంలో ఎవరికీ అన్నం రుచించని సమయంలో ప్రధాని మాత్రం పీడబ్ల్యూడీ గెస్ట్‌హౌస్‌లో ప్రబుత్వ ఖర్చుతో సాయంత్రం 7.00 గంటలకు చాయ్, సమోసాలను ఎంజాయ్ చేశారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి విమర్శించారు. అమర జవాన్ల అవశేషాలను సేకరిస్తున్న తరుణంలో ప్రధాని ప్రచార కార్యక్రమంలో నిమగ్నమయ్యారని అన్నారు. ఓ దేశ ప్రధాని నుంచి ఈ తరహా ప్రవర్తన ఆశించగలమా? అని సూర్జేవాలా ప్రశ్నించారు. తక్షణమే క్యాబినెట్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాల్సి ఉండిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిఘా వైఫల్యం గురించి, ప్రాధాన్యతల గురించి నిలదీయాల్సి ఉందని అన్నారు. ఓవైపు దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో తలమునకలుగా ఉండాల్సిన ప్రధాని దక్షిణకొరియా పర్యటన అంటూ వెళ్లిపోయారని విమర్శించారు.

## ఎస్‌సిజెడ్, ఆర్‌ఆర్ కాలనీ సమస్యలపై కలెక్టర్‌తో చర్చ

యలమంచిలి రూరల్ః అచ్యుతపురం మండలంలోని ఎస్‌సిజెడ్, ఆర్‌ఆర్ కాలనీలోని వివిధ సమస్యలు పై యలమంచిలి ఎమ్మెల్యే విశాఖ (రూరల్) జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె.భాస్కర్, జాయింట్ కలెక్టర్ జి.సృజనతో నిర్వాసితుల సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఎస్‌సిజెడ్ కాలనీ డెవలప్‌మెంట్ చైర్మన్ బైలపూడి రాందాస్, ఎంపిటిసి లాలం రాజు, తుమ్మల రాజు, నీరుకొండ నరసింగరావు, చిప్పాడ మాజీ సర్పంచ్ రెడ్డిశ్రీను, లాలం రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘ సమావేశ భవనాలకు శంకుస్థాపనలు

గొలుగొండః మండలంలో గురువారం పుత్తడిగైరంపేట, పాకలపాడు గ్రామాల్లో గ్రామైక్య సంఘ సమావేశ భవనాలకు శంకుస్థాపన చేశారు. పుత్తడిగైరంపేట గ్రామంలో జిల్లా తెలుగు యువత సభ్యులు సామాజిక భవనానికి శంకుస్థాపన చేయగా, పాకలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ కామారెడ్డి రామన్న భూమి పూజ చేశారు. గ్రామాల్లో నిర్మిస్తున్న సామాజిక భవనాలు ఒక్కొక్కదానికి రూ.14 లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామైక్య సంఘ అధ్యక్ష కార్యదర్శులు, రూపల నాయుడు, పుత్తడి నారాయణరావు, రమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌కు నీటి విడుదల ఆపేస్తాం

లక్నో : ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌కు నీటి విడుదలను ఆపేస్తామని ఆయన హెచ్చరించారు. ఆ దేశానికి మూడు నదుల నుంచి నీళ్లు ఇస్తున్నామని, ఆ నదులపై ఆనకట్టలు కట్టి నీటి విడుదల ఆపేలా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. ఆ నీటిని యమునా నదికి మళ్లిస్తే.. ఇక్కడ నీటి వసతులు పెరుగుతాయని గడ్కరీ స్పష్టం చేశారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.36/2018-19/SE(WS&S)/EE-II(WS-M)/DB, dt:20-02-2019

01. Number of works : 12 Nos
02. Value of works (ECV) : Rs.508.15 Lakhs

| | | |
|---|---|---|
| 01 | Schedule sale opening Date | 20-02-2019 @ 11.30 PM |
| 02 | Schedule sale closing Date | 07-03-2019 @ 02.00 PM |
| 03 | Bid submission closing Date | 07-03-2019 @ 03.00 PM |
| 04 | Date of Opening of Tender | 07-03-2019 @ 04.00 PM |

Further details @ www.apeprocurement.gov.in
O/o EE-II(WS-M) SE(WS&S)


మొదటి పేజీ తరువాయి

## విద్యుత్తు ఉత్పాదనతో పాటు నిల్వసామర్థ్యం సవాలు

గురువారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలు నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. దేశంలో ధర్మల్ విద్యుత్తు కేంద్రం ద్వారా 60 శాతం విద్యుత్తు ఉత్పాదన జరుగుతోందని అయితే పారిస్ ఒప్పందాన్ని దృష్టిలో ఉంచుకుని 'పర్యావరణ హిత విద్యుత్తు ఉత్పాదన జరగాలంటే ప్రత్యామ్నాయ మార్గా లైన సౌర, పవన,గ్యాస్ ఆధారిత విద్యుత్తు ఉత్పాధన వైపు మళ్ళాల్సి ఉందన్నారు. ప్రత్యామ్నాయి విద్యుత్తు ఉత్పాదన మౌళిక సదుపాయాలపై ఖర్చు చేసే ఆర్థిక స్థితిలో భారత దేశం లేదన్నారు.ప్రైవేటు రంగంలో సౌర, పవన, బయోమాస్ పరిశ్రమల ద్వారా విద్యుత్తు ఉత్పాదనకు కంపెనీలు ముందుకు వచ్చినా సరిఅయిన నిల్వసామర్థ్యం లేక విద్యుత్తును ప్రైవేటు కంపెనీల నుంచి కొనిగోలు చేయడానికి అవరోధాలు ఎదురవుతున్నాయన్నారు. రోజులో అన్ని సమయాలలో విద్యుత్తు వినియోగం ఒకే విధంగా లేక పోవడం వల్ల డిమాండ్ పెరిగిన సమయంలో నిల్వచేసిన విద్యుత్తును వాడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవలసి ఉందన్నారు. దీని పై యువ ఇంజనీర్లు దృష్ఠ నిలిపి విద్యుత్తు స్టోరేజి పరిజ్ఞానంపై పరిశోధన జరపాలని పిలుపునిచ్చారు.

ఎన్‌టిపిసి జనరల్ మేనేజర్ ఎ.సి.సాహు మాట్లాడుతూ పర్యావరణ చట్టాల ఆధారంగా విద్యుత్తు ఉత్పాధన చేయాలంటే విద్యుత్తు కేంద్రాల అధునికీకరణకు రానున్న రోజులలో భారతదేశం 2 లక్షల కోట్ల రూపాయలను వెచ్చించాల్సి ఉందన్నారు. దీని వల్ల విద్యుత్తు వినియోగదారులపై భవిష్యత్తులో పెనుభారం పడక తప్పదన్నారు. దేశంలో ప్రైవేటు ఉత్పాదన విజయవంతం కాకపోవడం వల్ల 30వేల మెగావాట్ల విద్యుత్తు కేంద్రాలు మూతపడ్డాయన్నారు. సంప్రదాయేతర ఇందన వనరుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును క్రమపద్ధతి లేకుండా ధర్మల్ విద్యుత్తు ఉత్పత్తితో కలపడం వల్ల గ్రిడ్ పై ప్రభావం పడుతోందన్నారు. విద్యుత్తు ఉత్పాదన కేంద్రాల జీవిత కాలం దెబ్బతినడానికి ఇది ఒక కారణమన్నారు.ఈ సవాళ్ళను ఎదుర్కొవడానికి ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో 'నేత్ర' పెన్‌పీప్ పేరిట పరిశోధనా కేంద్రాలను నెలకొల్పినట్లు ఎన్‌టిపిసి జనరల్ మేనేజర్ తెలిపారు.

**ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే భూగర్భ కేబుల్ వ్యవస్థ:**

హుద్‌హద్ వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎదురయ్యే విద్యుత్తు ప్రసార సమస్యలను దృష్ఠిలో ఉంచురుని ఆకర్షణీయ నగరంగా ఎంపికయిన విశాఖలో 780 కోట్ల రూపాయిల వ్యయంతో భూగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్) ఎగ్సిక్యూటివ్ డైరక్టర్ బి.రమేష్ ప్రసాద్ వెల్లడించారు. 33 కె.వి,11 కె.వి, ఎల్‌టి కేబుళ్ళను భూగర్భంలో నిర్ధేశిత ప్రాంతంలో అమర్చుతామని తెలిపారు. విశాఖలోని ఎమ్.వి.పి.కాలనీ, పాండురంగపురం, అవుటర్ హర్బర్, సాగర్‌నగర్ వంటి తీర ప్రాంతాలలో జులై మాసాంతానికి భుగర్భ కేబుళ్ళ అమరిక పూర్తి చేయాలన్నది తమ లక్ష్యమని వెల్లడిచారు. వీధి దీపాలలో లెడ్ దీపాల వాడకం, గృహవసరాలకు లెడ్ దీపాలను పంపిణీ చేయడం ద్వారా నగరంలో దాదాపు 35 శాతం వరకు విద్యుత్తు వినియోగాన్ని తగ్గించగలిగామన్నారు. సదస్సుకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అధ్యక్షత వహించగా 3పి ఫౌండేషన్ ఎగ్సిక్యూటివ్ ఆఫీసర్ సూర్య జీడిగుంట, గీతం రిజిస్ట్రార్ కె.వి.జి.డి.బాలాజి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.నారాయణ రావు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎ.రాములు తరితరులు పాల్గొని ప్రసంగించారు.

## పుల్వామా ఘటనపై కాంగ్రెస్‌వి నీచరాజకీయాలు

పోలవరానికి నిధులు మేం ఇచ్చినప్పటికీ వాటిని చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేయలేదు అని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న రెండు పార్టీలూ కుటుంబ, అవినీతి పార్టీలు అని విమర్శించారు.

## 'పెద్దాయన'కు దక్కిన అరుదైన గౌరవం

ఎన్నికయ్యారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా, సభ్యునిగా, కార్పొరేషన్ ప్రతిపక్ష నాయకునిగా నియమితులై విజయవంతంగా నగరానికి తమ సేవలను అందించారు. రాజకీయంగానే కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక సేవలలో కూడా ముందుండే ఎస్‌ఎస్‌ఆర్ ఆంజనేయులు స్థానిక మాధవధార (సీతన్న గార్డెన్స్)లో తన సొంత నిధులతో ముగ్గురమ్మల దేవాలయాన్ని నిర్మించి ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు.

**కళింగ అభివృద్ధికి కృషి చేస్తా**

ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌ఆర్ అంజనేయులు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం టీడీపీయేనని, బీసీ కులాలలో ప్రతీ వర్గానికీ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి తద్వారా అందరికీ చేయూతనందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారని రామాంజనేయులు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి కళింగ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు చంద్రబాబుకు కృతజ్ఞుడనని రామాంజనేయులు అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న కళింగ కులస్థులందరినీ ఒకే త్రాటిపై నడిపించి కుల, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎస్‌ఎస్‌ఆర్ పేర్కొన్నారు. సుదీర్ఘకాలంపాటు తెలుగుదేశం పార్టీకి సేవలందించిన ఎస్‌ఎస్‌ఆర్ ఆంజనేయులుకు చాలా ఆలస్యంగానే గుర్తింపు లభించింది.

**మరో ఐదుగురికి స్థానం**

కళింగ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్లుగా పొందల కృష్ణారావు (శ్రీకాకుళం), చిగిరిపల్లి రామ్మోహనరావు (శ్రీకాకుళం), చింతాడ శ్రీనివాసరావు (శ్రీకాకుళం), కిల్లి వేణుగోపాలస్వామి (శ్రీకాకుళం), సంపతరావు కృష్ణారావు (పశ్చిమ గోదావరి)లకు ఈ కార్పొరేషన్‌లో స్థానం కల్పించినట్లు ఉత్తర్వులు అందాయి.

## కనీస మద్దతు ధర కోరుతూ రైతుల భారీ ర్యాలీ

విఫలం కావడంతో గురువారం కిసాన్ మార్చ్ పేరిట ర్యాలీకి చేపట్టారు. దీనిలో వేలాది మంది పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మార్చ్ చేసేందుకు మేం కదిలాం. కానీ పోలీసులు మాకు అనుమతి నిరాకరించారు.

గురువారం రాత్రి మంత్రి గిరీష్ మహాజన్‌తో సమావేశమై మా డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కోరాం. ఆయన సానుకూలంగా స్పందించారు. కానీ ఈ దఫా మాకు మాటల హామీలు వద్దు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుంచి లిఖితపూర్వక హామీ కావాలి. అప్పటి వరకు మేం ర్యాలీని కొనసాగిస్తాం అని ఆల్‌ఇండియా కిసాన్ సభా నేత అశోక్ ధవాలే తెలిపారు. తొలుత అనుమతి నిరాకరించినప్పటికీ తర్వాత నాసిక్ వెళ్లేందుకు పోలీసులు అనుమతించారు. ట్రక్కులు, వ్యాన్లు, ట్రాక్టర్లు, టెంపోల ద్వారా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు గురువారం రాత్రి నాసిక్ చేరుకున్నారు. ఫిబ్రవరి 27న ముంబయిలోని శాసనసభ వద్దకు చేరుకోగానే ర్యాలీని ముగించనున్నారు.

దాదాపు 7500 మంది రైతులు ఈ కిసాన్ ర్యాలీలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. గతేడాది మార్చిలో కూడా రైతులు ఇదే విధంగా ర్యాలీని చేపట్టారు. దాదాపు 30వేల మంది రైతులు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## అభివృద్ధి పనులపై చర్చ

నుంచి కొన్ని నిధులు సేకరించాం. గతేడాది సన్ నెట్‌వర్క్ కోటిన్నర నిధులు ఇచ్చింది. ఆ నిధులతో చిన్న కాంప్లెక్స్, యూత్ భవనం, ఫంక్షన్ హాల్, చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణం జరుగుతోంది. భోజన వితరణ కార్యక్రమం చాలా బాగా జరుగుతోంది. ఈ ఏడాది కోటిన్నర నిధులు భోజన వితరణకు వినియోగించాలని సన్ ఫౌండేషన్ కోరింది అని కవిత తెలిపారు.

## విలువలు, విశ్వసనీయత లేని పార్టీ టీడీపీ

పడుతున్నారని అన్నారు. జగన్ ఎవరైనా కలిస్తే ఉలిక్కి పడుతున్నారని, బాబుకు ఎందుకింత అభద్రతాభావం అని ఎద్దేవా చేశారు. రాజీనామాలు చేశాకే ఇతర పార్టీల నాయకులను వైఎస్ జగన్ పార్టీలో చేర్చుకుంటున్నారని తెలిపారు. ఏపీ, తెలంగాణ మధ్య విభేదాలు సృష్టించి ఓట్లు దుండుకునే వ్యూహం పన్నుతున్నారని మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

నేరస్తులకు కొమ్ముకాస్తూ చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ ఎమ్మెల్యే చింతమనేనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రామచంద్రయ్య ప్రశ్నించారు. ప్రజస్వామ్యంలో నీ అంత హీనమైన చరిత్ర ఇంకొకరిది లేదు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి దళితులపట్ల వెటకారంగా మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నారు.

దళితులను దూషించిన ఎమ్మెల్యేపై, రైతు కోటయ్య మృతి వంటి వాటిపై మీ చానెళ్లలో చర్చ పెట్టరు. చంద్రబాబు చక్రం తిప్పడం కాదు. తానే తిరుగుతున్నాడు అని ఎద్దేవా చేశారు. టీడీపీ విలువలు, విశ్వసనీయత లేని పార్టీ అని అన్నారు. పుల్వామా ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహించి ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న బాబు.. రాజమండ్రి పుష్కరాల్లో 30 మంది చనిపోతే బాధ్యత వహించారా అని సూటిగా ప్రశ్నించారు.

## పీఎఫ్‌పై వడ్డీ 8.65శాతం

సంవత్సరానికి 8.65శాతం, 2015-16సంవత్సరానికి 8.8శాతం, 2014-15,2013-14 సంవత్సరాలకు 8.75శాతం, 2012-13 సంవత్సరానికి 8.5శాతం వడ్డీ ఇచ్చారు. 2018-19 సంవత్సరానికి కూడా 8.55శాతాన్నే కొనసాగించే అవకాశాలున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి.

అయితే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వడ్డీరేట్లను పెంచేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

# పట్టుదలే విజయానికి మూల కారణం

## ఎన్‌టిఎస్‌ఇలో శ్రీచైతన్య విద్యార్థి ఘన విజయం .. నర్సీపట్నం ఎంఇఒ సాయిశైలజ



నర్సీపట్నంః నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జామి సాయి భాస్కర బ్రహ్మేష్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో తొలి దశలో ఎంపికయ్యాడు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబరు నెలలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక ఎన్‌టిఎస్‌ఇలో 162 మార్కులు సాధించి తొలి దశలో ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి జి.సాయిశైలజ బ్రహ్మేష్‌ను సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి పట్టుదలతో ఏ పరీక్షల్లోనైనా విజయం సాధించగలమన్నారు. గాజువాక రీజనల్ ఆర్‌ఐ మాకిరెడ్డి రమణ బ్రహ్మేష్‌ను అభినందిస్తూ ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయ సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం సాయిబ్రహ్మేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్‌టిఎస్‌ఇ సిలబస్ ఉపాధ్యాయులు నిరంతరం కృషి తన విజయానికి కారణమని తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌టిఎస్‌ఇ ఇన్‌చార్జ్ చాగంటి సంతోష్‌కుమార్, నాగమైథిలి, సత్యప్రభ, క్యాంపస్ ఇన్‌చార్జ్ నాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గురువారం ప్రముఖులు దర్శించుకున్నారు. తిరుపతికి చెందిన పపర్ల కరుణాకరన్ వెంకటనాథ స్వామిజీ, ఎపిఐపిఎస్‌ఎస్‌పిఎఫ్ డీజీ మదిరెడ్డి ప్రతాప్ మరియు జాతీయ ఎస్ సి కమిషన్ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ ఆధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా బేడా ప్రదిక్షణ, కప్పస్తంభం ఆలింగనం, అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా సింహాచలం ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.

# దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ



నర్సీపట్నంః నర్సీపట్నం మున్సిపాలిటీలోని 1వ వార్డులో గురువారం దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను మంత్రి అయ్యన్న తనయుడు, యువ నాయకులు చింతకాయల రాజేష్ అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ గత నెలలో 1వ వార్డులో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో చింతకాయల విజయ్‌తో పాటు వార్డులో పర్యటించామన్నారు. పర్యటనలో భాగంగా ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రజలు తమ సమస్యలను విన్నవించారన్నారు. అందులో భాగంగా తమ వార్డులో పది వీధి లైట్లు లేకపోవడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తెలియపరచి వీధిలైట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా వార్డులో ఇద్దరు దివ్యాంగులు తమకు మూడు చక్రాలు సైకిల్ లేక ఎటూ వెళ్లలేక ఇబ్బంది పడుతున్నామని, తమకు మూడు చక్రాల సైకిల్ ఇవ్వాలని కోరారని, దీంతో వారికి మూడు చక్రాల సైకిల్స్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమలో టౌన్ తెలుగు యువత అధ్యక్షులు లాలం మురళీకృష్ణ, డాబాల శ్రీను, కె.గణేష్ మంత్రి సతీష్, కృష్ణారావు మాస్టారు, శ్రీకాంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు



నాతవరంః రానున్న వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు కోరారు. గురువారం నాతవరం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అనంతరం చమ్మచింత భూములను మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని చమ్మచింత ఎంపిటిసి కాశపు నూకరాజు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, వైస్ ఎంపిపి వీసం చిట్టిబాబు, ఇన్‌చార్జ్ ఇఒపిఆర్‌డి త్రిమూర్తులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన తహశీల్దార్, ఎంపిడిఒలు

రావికమతంః రావికమతం మండల తహశీల్దార్, ఎంపిడిఒలు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు బదిలీల్లో భాగంగా వేరే చోటుకు వెళ్లారు. తహశీల్దార్‌గా శ్రీకాకుళం నుంచి వచ్చిన టి.నారాయణరావు, ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా ఇక్కడ సూపరిండెంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సి.వెంకటేశ్వరావులు బాధ్యతలు చేపట్టారు. అధికారులు అధికారులు రావడంతో కార్యాలయ పనులు ముందుకు సాగుతున్నాయి.



**తెలుగు దేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ధళితులు,బడుగు బలహీనవర్గాలపై మాట్లాడిన అనుచిత వాక్యలపై చర్య తీసుకోవాలసిందిగా కోరుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ .ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో ఈరోజు 4వ పట్టణ మరియు 5వ వ పట్టణపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ యస్.సి.నాయ కులు, సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.**

# రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టరుగా పాశర్ల



సింహాచలం :సింహాచల ప్రాంత వాసి, మాజీ సర్పంచి, టీడీపీ జిల్లా అర్బన్ ఉపాధ్య క్షుడు కాపు సామాజికవర్గ నేత అయినటు వంటి పాశర్ల ప్రసాద్‌ను మరో పదవి వరించింది. రాష్ట్ర తూర్పు కాపు కార్పొ రేషన్ డైరెక్టరుగా నియమిస్తు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉతర్వులు జారీ చేసింది.

టిడిపి పార్టీలో ఉంటూ తొలినుంచి ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ 72వ వార్డు మరియు భీమిలి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కష్టపడి అనేక ప్రజాసమస్యలలో పాలుపంచుకొంటూ నిత్య శ్రామికుడిగా పార్టీ కోసం ప్రజల కోసం ఆయన పడిన కష్టానికి గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ పదవి ఆయనకు కట్టబెట్టింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నా సేవలను గుర్తించి ఈ బాద్యతలు అప్పచెప్పినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శక్తివంచన లేకుండా పదవికి న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సింహాచలం 72వ వార్డు టిడిపి నాయకులు, కాపు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అయనకు పెద్దఎత్తున గజమాలలతో సత్కరించి శుభాకంక్షాలు తెలియచేశారు.

# ఎన్టీఆర్ పథకం ద్వారా నిర్మించిన ఇళ్ల గృహ ప్రవేశం



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిధి తుమ్మడపాలెం వద్ద ఎన్టీఆర్ పథకం ద్వార నిర్మించిన ఇంటిని టీడీపీ వార్డు నాయకుడు పెంటకోట అజయ్ బాబు గురువారం ఉదయం ప్రారంభించారు.

ఈమేరకు నిర్మించిన ఇంటికి ప్రభుత్వం ధ్వార రెండు లక్షల ఏభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో నర్సింగరావు, తిరుపతిరావు, పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామంను మనమే అభివృద్ధి చేసుకోవాలి : అవంతి



భీమునిపట్నం : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి. శ్రీనివాసరావు భీమిలి వైకాపా సమ న్వయకర్త గా బాధ్యతలు చెప్పేటిన వెంటనే భీమిలి నియోజక వర్గ వై.సి.పి,పార్టీ కార్యక్రమాలు మొట్ట మొదటి గా భీమిలి మండలం అన్నవరం గ్రామం లో ప్రారంభించారు. ముదుగా అక్కడ వున్న రామాలయం లో పూజలు నిర్వహించారు. అవంతీ కి చిప్పాడ గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతం లో ఈ నియోజకవర్గం నుంచి మీ అందరి ఆశీసులతో గెలిచానని మీ గ్రామంలో ప్రతీ సమస్య నా సమస్య గా తీసుకొని పరిష్కారిస్తానని, అలాగే స్థానికులు ఇక్కడ వున్న దీవిస్ వల్ల ఇబ్బందులు తెలిపారని తాగడానికి మంచినీరు కూడా లేకుండా విష పూరితం అయిందని.వారు చెప్పారని. దీవిస్ విష పూరితమైన నీటి సుబ్రపరచి సముద్రమ లోకి వదలాలని అప్పుడు భూగర్భజలాలు సముద్ర జలాలు విషపూరితంగా కాకుండా వుంటాయని కోరారు అంతే కాకుండా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని దీనిపై టిడిపి ప్రభుత్వం విఫల మైనదని. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే స్థానికులకు దీవిస్ లో ఉద్యోగ అవకాశాలు కలిపిస్తామని తెలిపారు.ప్రతీ గ్రామం లో ప్రతీ ఒక్కరు స్వపరి పాలన తో ముందుకు పోవాలని మన గ్రామంను మనమే అభివృద్ధి చేసుకోవాలని ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరు రాబోయే రోజులలో కొత్త నాయకుడు యువకుడు అయినటు వంటి జగన్ మోహనరెడ్డి కి అవకాశం ఇవ్వాలని మార్పు కావాలంటే వై.ఎస్.ఆర్.సి.ని గెలిపించాలని కోరారు.పార్లమెంట్ సమన్వయ కర్త ఎం.వి.వి.సత్య నారాయణ మాట్లాడుతూ ఎన్నో మంచి పనులు చేసినటువంటి నిజాయతి గల వ్యక్తి అవంతీ అని ఆయన రావడం ఎంతో అనందకరం అని జగన్ మోహన్ రెడ్డి ఎదయితే మేనిఫెస్టో లో పెట్టారో అవి అన్ని నెరవేరుస్తారని అన్నారు. ఇప్పుడు వున్న ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి పదకాలను కాపీ కొడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో చెన్నా దాసు,కోల.గురువులు,వేంపాడ శ్రీనివాసరెడ్డి,పెద్దబాబు,చెల్లూరు పైడప్పడు, గోపిరాజు,కనకల రామారావు సుంకర.గిరిబాబు, మాజీ ఎంపిటిసి సూరిబాబు, అప్పన్న,ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపురంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీభరత్



విశాఖపట్నం : ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరంను గురువారం తేది: 21-2-2019న 28వ వార్డు అల్లిపురం వెంకటేశ్వర మెట్టు దగ్గర ఉచిత వైద్య శిబిరాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులకు ఉచితంగా వైద్య సేవలు పొందా లన్నారు. ఈ శిభిరంలో మూత్ర పిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు.అల్లిపురంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం కంటి సమస్యలు, వినికిడి, మోకాళ్ళు నోప్పి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 250 మందికి దంత పరీక్షలు, 230 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 220 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు విల్లూరి చక్రవర్తి దంపతులు, ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రథమ స్థానాన్ని నిలబెట్టుకోవాలి

## మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నంః రాష్ట్రంలోనే అగ్రగామిగా వెలుగొందుతూ వైద్య సేవల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రాంతీయ ఆసుపత్రి ఆ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిలాషించారు. గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 150 పడకలు గల ఈ ఆసుపత్రికి అవసరమైన డాక్టర్లు వైద్య సిబ్బందిని పరిపాలనా సిబ్బందిని మంజూరు చేస్తూ జిఒ ఎంఎస్ నెం.49 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులను చేసిందని వెల్లడించారు. దీని మూలంగా మరింత మంది సిబ్బంది స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తారని వేగంగా వైద్య సేవలను అందించే వీలు కలుగుతుందన్నారు. ఆసుపత్రులలో ప్రసవాలు, శస్త్ర చికిత్సలు నిర్వహించినందుకు ఎన్టీఆర్ ఆరోగ్య సేవల ద్వారా ఒక ప్రసవానికి రూ.8000, శస్త్ర చికిత్సకు రూ. 4500 ప్రభుత్వం చెల్లించేందుకు ఉత్తర్వులు వెలువరించారని చేస్తూ ఆసుపత్రి ఆర్థికంగా స్వయం సమృద్ధం సాధించేందుకు ఉత్తర్వులు ఉపకరిస్తాయన్నారు. నర్సీపట్నం ఆసుపత్రిలో నెలకు 400 ప్రసవాలు జరుగుతున్నాయని, దానిమూలంగా ఆసుపత్రికి రూ.32లక్షలు ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ మొత్తంలో 45 శాతం ఆసుపత్రి కమిటీకి, 35 శాతం పని చేసిన డాక్టర్లు, సిబ్బందికి చెందుతుందన్నారు. కష్టపడి పని చేస్తే గుర్తింపు వస్తుందని, అయితే వచ్చిన గుర్తింపును నిలబెట్టుకునేందుకు మరింత బాధ్యతగా పని చేయవలసి ఉంటుందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరించిన మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఆసుపత్రి మీద ఒత్తిడి తగ్గించేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బలిఘట్టంలో ఎన్టీఆర్ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇటీవల ఆసుపత్రికి వచ్చిన మచ్చను తొలగించుకునేందుకు సమిష్టిగా పని చేయాలన్నారు. పరిపాలన అనేది కత్తిమీద సాము వంటిదని అందరి సహకారం ఉంటేనే అది సాధ్యపడుతుందని చెప్పారు. జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ నాయక్ మాట్లాడుతూ రూ.14 కోట్లతో అభివృద్ధి చేసిన నర్సీపట్నం ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో అనేక విభాగాల్లో ప్రథమ స్థానం పొందిందన్నారు. ఆసుపత్రి వైద్య సేవలు స్వచ్ఛ సర్వేక్షన్ పౌరసేవలలో 191 శాతం ప్రగతి సాధించిందన్నారు. జిల్లాలో 9 ఆసుపత్రులను స్థాయి పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. నర్సీపట్నంతో పాటు అనకాపల్లి, పాడేరు, అరకు, చింతపల్లి, కోటవురట్ల, నక్కపల్లి, కె.కోటపాడు, అగనంపూడి, ఎలమంచిలి ఆసుపత్రులకు ఈ పెంపుదల వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశందొర, డాక్టర్ సుధాశారద, డాక్టర్ సిఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరజవాన్ల త్యాగాలు చిరస్మరణీయం

యలమంచిలి రూరల్: వీరమరణం పొందిన జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని స్థానిక బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ పట్నాయక్ అన్నారు. పట్టణంలోని కొత్తపేట యువత, స్థానికులు కలిసి అమరవీరులకు జోహార్లు అంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. అదే విధంగా యలమంచిలి తైక్వాం డో క్లబ్ కోచ్ నగిరెడ్డి సత్య నారాయణ ఆధ్వర్యంలో విద్యా ర్థులు అమరవీరులకు నివాళ్లు అర్పించారు. అనంతనం కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ పట్నా యక్‌తో పాటు ఎస్.రాయవరం ఎంఇఒ మూర్తి మాట్లాడుతూ ఉగ్రదాడిలో ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ల సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్య క్రమంలో హాకీ అసోసియేషన్ ప్రతినిధి జెవిఆర్.రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దత్తాత్రేయ, జెవి.రమణ తదితరులు పాల్గొన్నారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/237**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్‌వైఎస్ విభాగము కొరకు 02 నెం.లు 80 టిఆర్ ట్రైలర్ మౌంటెడ్ మొబైల్ బిల్ట్ వాటర్ ప్లాంట్ల సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగు మరియు కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 5,00,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌ఇసిఇ విభాగము వద్ద 27 ఫిబ్రవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 16 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0223/1819** డిజిఎమ్ (ఆర్‌పి)





## కష్టపడి పనిచేస్తేనే ఉన్నత పదవులు

చీడికాడ : కష్టపడి పనిచేసిన వారికి ఉన్నత పదవులు వరిస్తాయని తహశీల్దార్ సుబేష్‌బాబు అన్నారు.డిప్యూటీ తహశీల్దార్ ఎంవీవీ ప్రసాద్ తహశీల్దార్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను రెవెన్యూశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. తహశీల్దార్‌గా పదోన్నతి పొందిన ప్రసాద్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సామగ్రి పంపిణీ

ఎస్.రాయవరం+ మండలంలో మేజర్ పంచాయతీ తిమ్మాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండషన్ ఆధ్వర్యాన పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండషన్ ప్రతినిధి కె.వి రమణ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు పలు సూచనలు చేశారు. కష్టించి చదివితే మంచి ఫలితాలు సాధిం చవచ్చునని తెలిపారు. 10వ తరగతి అనంతరం వివిధ కోర్సుల వివరాలు, వాటిపై అవగాహన కల్పించారు.అనంతరం 27 మందికి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నానాజీ, వెంకయ్య, వెంకటలక్ష్మి, శివ, చిన దేములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' కూలీలకు అదనపు కూలి

ఎస్.రాయ వరం: ప్రభుత్వం రానున్న వేసవిని దష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు అదనంగా కూలి పెంచినట్టు ఎంపిడిఒ పి.విజరు థామస్ తెలిపారు. ఉదయం ఆయన ఎన్ఆర్ఇజిఎస్ విఆర్ పిలు, మేట్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, లేబర్ బడ్జెట్‌ను ప్రతి పంచా యతీలో 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఫిబ్రవరిలో రూ.25, మార్చిలో రూ.30, ఏప్రిల్‌లో రూ.20లను కూలీలకు అదనంగా పెంచారని వివరిం చారు. 100 రోజులు కూలి పనులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఆర్ఇజిఎస్ ఏపిఒ గంగునాయుడు, పలు గ్రామాల విఆర్‌పిలు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు వెల్లడి



ములగాడ: మల్కాపురం పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ సి ఐ వాసుదేవ రావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అదేవిధంగా ప్రధాన రహదారికి ఇరువైపుల భారీ వాహనాలు మరియు వివిధ వాహనాలు పార్కింగ్ చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తోపాటు వాహనాన్ని సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఇదే కాకుండా ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపితే వెను వెంటనే వీరిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని మైనర్లు వాహనాలు నడుపుతూ మాకు పట్టుబడితే వీరిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ రంగులు రైటర్ మురళి రమణ కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా విల్లూరి చక్రవర్తి



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా నన్ను నియమించినందుకు ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి, విద్యా శాఖ మాత్యులు గంటా శ్రీనివాస రావుకి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు చింత కాయల అయ్యన్న పాత్రుడుకి, ముఖ్యంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి విల్లూరి చక్రవర్తి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీటిసమస్యను పరిశీలించిన అధికారులు, నాయకులు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ బిసి కోలనీలోగల మంచి నీటి సమస్యను గురువారము పరవాడపంచాయితీ కార్యదర్శి యమ్ .సుభాష్ ,అర్ డబ్లూయస్ అదికారి పైల రమణ, మరియు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పైలరామచంద్రరావు పరిశీలించారు. మంచినీరు రాకపోవటానికి గల కారణాలను తెలుసుకోని వెంటనే సమస్యను పరిష్కరించాలనీ సంబందిత కాంట్రాక్టర్‌కు సూచించారు.

## ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట



చీడికాడ : మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడు మండలం గవరపాలెం పంచాయితీ శివారు లెక్కవలవాని పాలెం శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్టకు ముఖ్య అతిధిగా జిఎస్ఎన్ ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీకి పదివేలురూపాయలు అందజేయటం జరిగింది. కోలాటాల బృందాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు మాజీ జెడ్పీటీసీ కసిరెడ్డి అప్పల నాయుడు, సర్పంచ్ లెక్కల పెంటయ్య, ఎక్స్ ఎంపీటీసీ సూర్య నారాయణ, పాల సంఘ అధ్యక్షులు గేదెల సత్యనారాయణ, టీడీపీ నాయకులు సత్యం, సభ్యులు ఎల్‌పి.నాయుడు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శయన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



విశాఖపట్నం : ప్రత్యేక జీవో ద్వారా శ్రీ శయన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర శ్రీ శయన కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు డిమాండ్ చేశారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శయన కులస్తులకు 13 జిల్లాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా తమ కులానికి అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కులస్తులు సంక్షేమ దృష్ట్యా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్లె గోపాలకృష్ణ, లావేటి సూర్యనారాయణ, జోగారావు, గొర్లె భరత్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల చింతమనేనికి చిత్తశుద్ధి లేదు



ములగాడ: దళితులను కించ పరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే చింత మనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రాంతం దళిత సంఘాలతో కలిసి నేషనల్ ఫోరం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు పారిశ్రామిక ప్రాంతం 49 పరిధిలో గల ప్రకాష్ నగర్ లో ఏడు గుడిలో వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాలాబిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు చింతమనేని డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు అనంతరం నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ పశ్చిమ నియోజకవర్గ బీసీ కన్వీనర్ కొల్లి నూక రెడ్డి ఎస్ సి యూత్ అధ్యక్షులు అనపర్తి సైదా సుదర్శన్ మాట్లాడుతూ రాజకీయాల్లో పదవులు తన అహంకారంతో దళితుల పట్ల కనీసం చింతమనేనికి కి చిత్తశుద్ధి లేక దళితు లను చిన్నచూపు చూస్తూ చింతమనేని విర్రవీగు తున్నారు ఈ పద్ధతిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళితులపై అసభ్య పదజాలంతో విరుచుకు పట్టడం సమంజసం కాదని అదేవిధంగా దళిత రత్న మాటూరి చిన్నారావు మాట్లాడుతూ దళితులపై ఇలా అసభ్యంగా మాట్లాడటం ప్రభుత్వానికి తగదని ఎమ్మెల్యే చింతమనేని పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పూడి మల్లేశ్వరరావు ఎల్లేటి విజయ్ కుమార్ అనపర్తి బాబ్జి మళ్ల ధన లతా ముప్పిడి ఋషి కుమార్ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల విస్తరణతోనే అభివృద్ధి

### కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం : రహదారుల విస్తరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. గురువారం స్థానిక ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ నుండి చింతలవలస వరకు రోడ్డు విస్తరణ పనులకు మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను వేగ వంతం చేయడానికి చర్యలు తీసుకుం టున్నామన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలం దరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా శంకుస్థాపన చేసిన రోడ్డుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ ప్రకటించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాన్సాస్ డైరెక్టర్ అధితి గజపతిరాజు, ఖాదీ అండ్ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ ఛైర్మన్ ఐవిపి రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కనకల మురళీమోహన్, పట్టణపార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, పార్టీ నాయకులు గణపతినీడి శ్రీనివాసరావు, విజ్జపు ప్రసాదరావు, పార్టీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## భీమిలి ఎన్‌జీఓల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.ఈశ్వరరావు



భీమునిపట్నం : స్థానిక ఎన్,జీ.ఓమ్‌లో ఎన్.జీ.ఓల అసోసి యేషన్ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అద్యక్షులు ఎం. ఈశ్వర రావు అద్యక్షత వహించారుఈ సమావేశం లో నూతన కార్య వర్గంను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఎన్నికల ఆఫీసర్ గా పి.ఎం.జవహర్ మరియు అసిటేంట్ ఎన్నికల ఆఫీసర్ గా ఎల్.కృష్ణ మూర్తి ఆద్వర్యంలో జరిగింది.కార్యవర్గ ఎన్నిక ఏక గ్రీవంగా జరిగింది ప్రెసిడెంట్ గా ఆర్. తాళ్ళవలస ఎం.పి. హెచ్.ఓ. ఎం.ఈశ్వరరావు,కార్యదర్శిగా వై.నూకరాజు, ట్రేజరర్ గా కె. కోటేశ్వరరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కొంకిపూడి. రామ శ్రీను, వైస్ ప్రెసిడెంట్లు గా గోవిందరావు,కాళ్ళ సాయిబాబా, పి.భారతి,జాయింట్ సెక్రెటరీ గా టి.ఎస్.ఆర్.మూర్తి, టి.ఆనంద రావు, సి.హెచ్.పద్మకుమారిలు ఎంపికయ్యారు.వీ రందరిచేత ఎన్నికల ఆఫీసర్ పి.ఎం.జవహర్ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిగా జిల్లా అద్యక్షులు కె ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి సత్తిబాబు, రాష్ట్ర ఉపాద్యక్షులు ఆర్ రవిశంకర్, జిల్లా మహిళా చైర్ పర్సన్ కె .చిలకవాణి, మాజీ అద్యక్షులు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న మల్కాపురం పోలీసులు



ములగాడ: మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల 45 వార్డు ఏ కే సి కాలనీలో ఒక మహిళ ఇంట్లో నిల్వ వున్న రేషన్ బియ్యం సుమారు 1500 కేజీలు లను మినీ వ్యాన్ తో యలమంచిలి తరలిస్తుండగా గురువారం ఉదయం 5 గంటల సమయంలో మల్కాపురం పాత మహాలక్ష్మి థియేటర్ దగ్గర రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న మల్కాపురం పోలీసులు అనుమానంతో మినీ వ్యాన్ ని నిలిపి తనిఖీలు చేశారు మినీ వ్యాన్ లో రేషన్ బియ్యం ఉండడంతో మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి వాహనాన్ని డ్రైవర్ క్లీనర్ లను అదుపులోకి తీసుకొని రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు

## నేడు డౌనూరులో మెగా వైద్య శిబిరం

కొయ్యూరుః మండలంలోని డౌనూరులో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆరోగ్యమిత్ర దీపిక తెలిపారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ డౌనూరు వారపు సంత ఆవరణలో నిర్వహించనున్న ఈ శిబిరానికి విశాఖపట్నానికి చెందిన సాగరదుర్గ, విజేత ఆసుపత్రుల నుంచి ప్రముఖ వైద్య నిపుణులు హాజరవుతున్నారని తెలిపారు. అందువల్ల దీర్ఘకాలిక రోగాలు బారిన పడిన శస్త్ర చికిత్సలు అవసరమైన రోగులతో పాటు సాధారణ రోగులు వారి రేషన్ కార్డు, ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులతసద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## 72 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 72 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు పలువురు మాట్లాడుతూ జనసేన నేత సీతారాం తమ వెంట ఉండి పోరాడకపోతే ఈపాటికి తమకు జరగాల్సిన అన్యాయం జరిగిపోయేదన్నారు. న్యాయం జరిగే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజనాల శ్రీకాంత్, సురేష్, రాజేష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**IA 308/2018 in OS 23/2013**

వాది-పిటిషనరు : కర్నేయిన జయరాంనాయుడు
ప్రతివాద్లు - రెస్పాండెంట్లు : కర్నేయిన భగవతిరావు వగైరాలు

**To**
**R-1** : కర్నేయిన భగవతిరావు, S/o. లేటు జగన్నాధంనాయుడు, రి॥లెక్చరర్, ప్రస్తుం ప్లాట్ నెం.1. భగవతినిలయం, చాపురం పంచాయితీ, శ్రీకాకుళం రూలర్, శ్రీకాకుళం మండలం & జిల్లా
**R-2** : కర్నేయిన మాలతి, W/o. లేటు రఘువరంనాయుడు, సా॥ DCCB కాలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం మండలం & జిల్లా
**R-3** : కర్నేయిన వెంకటేశ్వరరావు, S/o. లేటు జగన్నాధం నాయుడు, ప్రైవేటు ఉద్యోగి, సా॥ ఫ్లాట్ నెం.1, రత్న నివాస్, M.V.P. కోలనీ, సెక్టర్-12, విశాఖపట్టణం మండలం & జిల్లా
**R-4** : వావిలపల్లి భగవతి, W/o. క్రిష్ణమూర్తి, సా॥ M.V.P. కోలనీ, సెక్టర్-12, విశాఖపట్నం మండలం & జిల్లా
**R-5** : మండల భాగ్యలక్ష్మి, W/o. దామోదరరావు, సా॥ ఫ్లాట్ నెం.77, సెక్టర్-12, M.V.P. కోలనీ, విశాఖపట్నం మండలం & జిల్లా.
**R-6** : కర్నేయిన గీతిక, D/o. late కర్నేయిన రఘువరం నాయుడు, (W/o.శేఖర్), ప్రస్తుతం C/o.కర్నేయిన రఘువరంనాయుడు, సా॥DCCB కోలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం మండలం & జిల్లా.
**R-7** : కర్నేయిన దీపిక, D/o. లేటు కర్నేయిన రఘువరంనాయుడు, ప్రస్తుతం C/o. కర్నేయిన రఘువరం నాయుడు,సా॥ DCCB కోలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం మండలం & జిల్లా.

పై నెంబరు పిటిషను పరిహారంలు కోరుచూ పిటిషనరు పై నెంబరు పిటిషను దాఖలుచేసినందున మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల **తే:18-03-2019దీని ఉదయం 10-30గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. మీరు అటుల హాజరు కాని యెడల మిమ్ములను ఎక్సు పార్టీ చేసి మీ పరోక్ష మందు పిటిషనరుకు అవసరమగు తీర్మానం చేయడమగునని యీ నోటీసు మూలంగా మీకు తెలియపర్చడమైనది.

**శ్రీ M. చిరంజీవరావునాయుడు**
**అడ్వకేటు, రాజాం**
రాజాం
తే: 17-02-2018 దీ
**పిటిషనరు - వాది తరపు అడ్వకేటు**



**మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**IA 307/2018 in OS 23/2013**

వాది-పిటిషనరు : కర్నేయిన జయరాంనాయుడు
ప్రతివాద్లు - రెస్పాండెంట్లు : కర్నేయిన భగవతిరావు వగైరాలు

**To**
**R-1** : కర్నేయిన భగవతిరావు, S/o. లేటు జగన్నాధంనాయుడు, రి॥లెక్చరర్, ప్రస్తుం ప్లాట్ నెం.1. భగవతినిలయం, చాపురం పంచాయితీ, శ్రీకాకుళం రూలర్, శ్రీకాకుళం మండలం & జిల్లా
**R-2** : కర్నేయిన మాలతి, W/o. లేటు రఘువరంనాయుడు, సా॥ DCCB కాలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం మండలం & జిల్లా
**R-3** : కర్నేయిన వెంకటేశ్వరరావు, S/o. లేటు జగన్నాధం నాయుడు, ప్రైవేటు ఉద్యోగి, సా॥ ఫ్లాట్ నెం.1, రత్న నివాస్, M.V.P. కోలనీ, సెక్టర్-12, విశాఖపట్టణం మండలం & జిల్లా
**R-4** : వావిలపల్లి భగవతి, W/o. క్రిష్ణమూర్తి, సా॥ M.V.P. కోలనీ, సెక్టర్-12, విశాఖపట్నం మండలం & జిల్లా
**R-5** : మండల భాగ్యలక్ష్మి, W/o. దామోదరరావు, సా॥ ఫ్లాట్ నెం.77, సెక్టర్-12, M.V.P. కోలనీ, విశాఖపట్నం మండలం & జిల్లా.
**R-6** : కర్నేయిన గీతిక, D/o. late కర్నేయిన రఘువరం నాయుడు, (W/o.శేఖర్), ప్రస్తుతం C/o.కర్నేయిన రఘువరంనాయుడు, సా॥DCCB కోలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం మండలం & జిల్లా.
**R-7** : కర్నేయిన దీపిక, D/o. లేటు కర్నేయిన రఘువరంనాయుడు, ప్రస్తుతం C/o. కర్నేయిన రఘువరం నాయుడు,సా॥ DCCB కోలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం మండలం & జిల్లా.

పై నెంబరు పిటిషను పరిహారంలు కోరుచూ పిటిషనరు పై నెంబరు పిటిషను దాఖలుచేసినందున మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల **తే:18-03-2019దీని ఉదయం 10-30గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. మీరు అటుల హాజరు కాని యెడల మిమ్ములను ఎక్సు పార్టీ చేసి మీ పరోక్ష మందు పిటిషనరుకు అవసరమగు తీర్మానం చేయడమగునని యీ నోటీసు మూలంగా మీకు తెలియపర్చడమైనది.

**శ్రీ M. చిరంజీవరావునాయుడు**
**అడ్వకేటు, రాజాం**
రాజాం
తే: 17-02-2018 దీ
**పిటిషనరు - వాది తరపు అడ్వకేటు**

## సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో..
# ఓటింగ్ యంత్రములపై అవగాహన సదస్సు



కాట్రేనికోన : కాట్రేనికోనలో సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో గురువారం ఎమ్. నాగరాజు అధ్యక్షతన ఓటింగ్ యంత్రములపై అవగాహన సదస్సు జరిగింది. ఎలక్ట్రికల్ ఓటింగ్ యంత్రాల వినియోగం నూతనంగా ప్రవేశపెట్టిన వి వి పాడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ ఎలక్ట్రికల్ ఓటింగ్ యంత్రముల ద్వారా ఓటు వేసే విధానం వేసిన ఓటు అభ్యర్థి సరిచూసుకునుటకు అవకాశం కల్పించే వి వి పాడ్స్ గురించి విద్యార్థిని, విద్యార్థులకు ఆర్ ఐ. సత్యనారాయణ వివరించారు.విధ్యార్థిని విద్యార్థులకు ఓటింగ్ యంత్రముల ద్వారా మాక్ ఓటింగ్ నిర్వహించారు. ఈనెల 23,24 తేదీలలో ఓటు నమోదు కార్యక్రమం ఉంటుందని అర్హత కలిగిన వారు ఫారం 6 ని నింపి అందజేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.నాగరాజు, కొంకి రవి, సతీష్, రాంబాబు, శ్రీనుబాబు, వెంకటేశ్వరరావు, రమణ, వెంకటలక్ష్మి, రామచంద్రరాజు, విఆర్ఓ వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజు, రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన ఎలక్షన్ కమీషన్ అధికారులు



పెద్దాపురం: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌకర్యం కొరకు ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు. ఎన్నికల కమీషన్ నుండి జిల్లా పర్యటనకు విచ్చేసిన రిగ్యులేటరీ ఆడిట్ బృందం గురువారం ఉదయం కాకినాడ సిటీ, పెద్దాపురం నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణకు, ఓటర్ల సౌకర్యం కొరకు చెపట్టిన సౌకర్యాలను పరిశీలించారు. కార్యదర్శి టిసి కోమ్, సెక్షన్ ఆఫీసర్ ఎంసి శర్మ, ఎఎస్ఓ శికుమార్‌లతో కూడిన బృందం వెంట కలెక్టర్ చేపట్టిన ఏర్పాట్లను వివరించారు.

జిల్లా కలెక్టర్ రాజమండ్రి తరలి వెళ్ళిన అనంతరం ఈ అంశాలు పిఠాపురం, అనపర్తి నియోజకవర్గాల పరిధిలో ఏ విధంగా అమలు చేసినదీ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, బిఎల్ఓలతో ఆడిట్ టీమ్ సమీక్షించింది. ఈ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత, ఎన్నికల కమీషన్ నిర్ధేవాల అమలు జరుగుతున్న తీరు పట్ల రెగ్యులేటరీ ఆడిట్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. తదుపరి ఈ బృందం రాజమండ్రికి తరలివెళ్ళింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్‌డిఓ ఎస్ఎస్‌విబివి వసంతరాయు, ఎఆర్ఓ కె గోపాలకృష్ణ, నరసింహరావు, పిఠాపురం ఆర్ఓ పి. శివన్నారాయణరెడ్డి, ఎఆర్ఓ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, అనపర్తి ఆర్ఓ ఎం. ముక్కంటి ఎఆర్ఓ ఆర్. రామకృష్ణ, డిఎస్‌పిలు చిలకరామారావు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## నైట్ ప్యాకేజ్ పారిశుద్ధ కార్మికులు జనరల్ బాడీ సమావేశం
## జీవీఎంసీ సి ఐ టి యు



విశాఖపట్నం: జీవీఎంసీ జోన్ 5 గాజువాక డైట్ ప్యాకెట్స్ 24 25 నెంబర్ పారిశుద్ధ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ నాయకులు జి సుబ్బారావు మాట్లాడుతూ తెల్లారేసరికి ఊరంతా శుభ్రపరిచే విధంగా ఈ రాత్రి పారిశుద్ధ కార్మికులు పని ప్రజలకు ఎంత గానో మేలు కలుగుతుంది అని ప్రధానమైన రోడ్లు రాత్రిపూట క్లీనింగ్ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఈనెల 28వ తేదీన రాష్ట్ర మహా సభకు కుటుంబాలతో బంధుమిత్రులతో రాష్ట్రంలో 110 మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులు ఆయా మున్సిపల్ ప్రతినిధులు హాజరుకానున్నారు. వీళ్ళందరూ మన కష్టాలు తీర్చుటకు ఈ మహాసభల తీర్మానం జరుగుతుందని జీవీఎంసీ ఎంప్లాయిస్ మరియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి సుబ్బారావు గొలగాని అప్పారావు గణేష్ బాలరాజు నాగ రాజు రాణి రాము తదితరులు కార్మికులను ఉద్దేశించి జరిగిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా 142 జీవో ప్రకారం కనీస వేతనం 16 వేల మూడు వందలు వందలు 279 జీవో రద్దు తదితర అంశాలపై తీర్మానాలు నూతన కమిటీ చర్చించి అమలు చేయడం కోసం కృషి చేస్తుంది అని అన్నారు.

# మాతృ భాషంటే తల్లితో సమానం

విశాఖపట్నం: మాతృ భాషంటే తల్లితో సమానమని టీడీపీ యువనేత శ్రీభరత్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం మద్దిల పాలెం జంక్షన్‌లో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి ఆయన పూల మాల వేసి అంజలి ఘటించారు. అమ్మ వంటి సొంత భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపాది అవకాశాలు కోసం విద్యార్దులు ఇతర భాషలను నేర్చుకుంటున్న తెలుగు భాషకు కూడా ప్రాముఖ్యతను ఇవ్వాలని కోరారు.. మన రేపటి తరానికి మన మాతృ బాషను అందించాల్సిన భాద్యత ఉందన్న విషయాన్ని నేటి యువతరం గుర్తించాలన్నారు.. తెలుగు వాళ్లు కలుసుకునే సందర్భంలో మనబాషలోనే మాట్లాడుకోవాలని సూచించారు. మాతృబాషను పరిరక్షిం చుకున్నప్పడే మనకు దక్కాల్సిన గౌరవం ప్రపంచవ్యాప్తంగా దక్కుతుందన్నారు. దినిని అందరు గుర్తించాల్సి ఉందని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నేతలు పితాని ప్రసాద్, వంశీ యాదవ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకట్ నాయుడుతో పాటుగా తెలుగు భాషాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడీపీ పాలనలో దళితులకన్నీ అవమానాలే

కాజులూరు: తెలుగుదేశం పాలనలో దళితులకు అన్నీ అవమానాలే ఎదురవుతున్నాయని వైఎస్ఆర్‌సిపి మండల ఎస్సీసెల్ కన్వీనర్ పి. సూర్యచంద్రం అన్నారు. వైఎస్సార్ సిపి నాయకుడు పోతురాజు బాబారావు ఆధ్వర్యంలో గురువారం గొల్లి పాలెంలో నిర్వహించిన సమావేశంలో సూర్యచంద్రం మాట్లాడారు. దళితులుగా పుట్టాలనీ ఎవరు కోరుకుంటారంటూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుచిత వాఖ్యలు చేసి తమను ఘోరంగా అవమానించారన్నారు. ఇప్పుడు అదే రీతిలో మీరు దళితులు, మీ కెందుకురా రాజకీయాలు అంటూ టిడిపి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అవమానకరంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఈ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతనూకరావు, పోతు శ్రీనువాసు దండింగ్ ప్రసాదు మాచర్ల శ్రీను, ఎం. రాంజీ, తదితర్లు పాల్గొన్నారు.

## జవాన్ల ఆత్మశాంతి కోసం పీఎంపీల ర్యాలీ

కాజులూరు: కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రవాదుల జరిపిన దాడిలో మరణించిన భారత జవాన్లకు ఆత్మశాంతి కలగాలని కోరుతూ పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గొల్లపాలెంలో ర్యాలీ నిర్వహించారు. కాకినాడ - కొట్టిపల్లి రహదారిలో వైఎస్సార్ జంక్షన్ వద్ద విద్యార్థులు మానవ హారం నిర్వహించి దేశంలో ఉగ్రవాదం అరికట్టాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎంపీ అసోసియేషన్ మండల శాఖ అధ్యక్షుడు, జీవీవీ సూర్యనారాయణ సంఘ సభ్యులు, పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన




గాజువాక : స్థానిక 58వ వార్డులో సుమారు 60 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డాక్‌యార్డ్ కాలనీ, దుర్గమ్మ రజకుల కాలనీలో రోడ్లు, కాలువల పనులకు వార్డు ఇంచార్జ్ మాడిశ కనకరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కానలీ పెద్దలు నాగేశ్వరరావు, అప్పారావు, మధు, తదితరులు పాల్గొన్నారు.



ఉక్కునగరంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖ విమల విద్యాలయ గ్రేడ్ -1 తెలుగు పండిట్ జి సుకుమార్, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు విళ్ళా రామ్మోహనకుమార్, బలిరెడ్డి సత్యనారాయణ, పట్టా రామ అప్పారావులు ఉక్కునగరంలో వున్న తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి మాతృభాష గొప్పతనాన్ని చాటుకున్నారు.

## 11వార్డులో రావాలి జగన్ - కావాలి జగన్



విశాఖపట్నం: గురువారం సాయంత్రం 11 వ వార్డు గాంధీనగర్ లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాజిరావు ఆధ్వర్యంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని ఇంటింటికి వెళ్లి నవరత్నాలు పథకాల గురించి వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు కుమారి, యూత్ ప్రెసిడెంట్ పి.కనక, ఆదిత్య, రమేష్, గణేష్, షేక్ బాబ్జి, బర్కత్ ఆలీ, చిన్న, గోవింద్, షేక్ జుబేర్, డి.శ్రీనివాస్, రాధ, శశికళ, పీలా వెంకటలక్ష్మి, సుజాత, బి. రామలక్ష్మి, పద్మ, రవనమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్కయ్యపాలెంలో ఉచిత అంబులెన్స్ ప్రారంభం

### - వారానికి రెండురోజులు ఉచిత మెగా వైద్యశిబిరాలు



విశాఖపట్నం : ఇక్కడ అక్కయ్యపాలెం రామచంద్రనగర్‌లో లక్ష్మిగాయిత్రి ఆసుపత్రి అధినేత డాక్టర్ కె.రామ్ కుమార్ ఉచితంగా అంబులెన్సును ఏర్పాటుచేశారు. దీనిని గురు వారం ఉదయం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వి.జె.ఎఫ్. అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా అభివృద్ధిచెందుతున్న విశాఖ నగరంలో దాతలు ముందుకు వచ్చి ఈ తరహా ఉచిత అంబులెన్సులు ఏర్పాటుచేయడం అభినంద నీయమన్నారు.

ఉచిత అంబులెన్సు ఏర్పాటు చేసిన డాక్టర్ కాండ్రేగుల రామ్‌కుమార్‌ను శ్రీనుబాబు అభినందించారు. ఆపద సమయాల్లో అంబులెన్సులు అవసరం ఎంతైనా వుంటుందన్నారు. అనంతరం డాక్టర్ కె. రామ్‌కుమార్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా ఈ ఉచిత అంబులెన్సును సమకూర్చుగలిగామన్నారు. నగర పరిధిలో ఎవరైనా అంబులెన్సు సేవలు ఉపయోగించుకోవచ్చునన్నారు. దీనితో పాటు వారంలో రెండురోజులు ఉచిత మెగా వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి రోగులకు అవసరమైన వైద్యపరీక్షలు, మందులు పంపిణీ చేపడతామన్నారు. మంగళవారం ఏదైనా ఒక పాఠశాల విద్యార్థులకు, శనివారం అవసరమైన ఒక ప్రాంతంలోనూ శిబిరాలు ఏర్పాటుచేస్తామన్నారు. తొలుత రామచంద్రనగర్ హనుమాన్ అసోసియేషన్ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కృష్ణారావు, శ్రీనివాస్, రెడ్డి, సురేష్‌రెడ్డి, టి.రమేష్, తదితరులు కోలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నికుల క్షత్రియ సప్తమ పరస మహొత్సవం

గాజువాక : గాజువాక నియోజకవర్గం 50 వార్డులో ప్రియదర్శని కాలనీలో అగ్నికుల క్షత్రియ సప్తమ పరస మహోత్సవం, అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి గాజువాక జనసేన నాయకులు, గాజువాక ప్రథమ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. అగ్నికుల క్షత్రియ సప్తమాన్ని కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.




# ఎన్నికల లబ్ధికోసమే ఇళ్ల పేరుతో టీడీపీ డ్రామాలు



విశాఖపట్నం: సుమారు ఐదేళ్ల పాలనలో ప్రజల సంపదను దోచుకుని అన్ని శాఖలను అవినీతి మయం చేసిన చంద్రబాబు ఎన్నికలు మరి కొద్ది రోజులలో జరుగుతున్న దృష్ట్యా ప్రజలను మభ్య పెట్టి లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని వైఎస్ఆర్‌సిపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళు ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కొద్ది రోజులు క్రితం పసుపు కుంకుమ పేరుతోరూ. 2500 డ్రోక్రా మహిళలకు అందచేశారని, ప్రస్తుతం ఇళ్ళు ఇస్తామంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలనుంచి రూ. 25 వేలు వసూళ్లు చేస్తున్నారని ఇన్నాళ్లు ఇవ్వని బాబు ఈ కొద్ది రోజుల్లో ఎలా ఇస్తారని ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ఉద్ధేశ్యంతో సరికొత్త డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. కొద్ది రోజుల్లో ఎమ్మెల్యే ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని తెలిసికూడ ఇలా నీచమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇళ్లు ఇస్తామని ఎవరైనా రూ. 25 వేలు డీడీ తీయమంటే ప్రజలు తీయవద్దని విజ్ఞప్తి చేశారు. జగన్‌మోహన్ రెడ్డి మరికొద్ది నెలల్లో ముఖ్యమంత్రి కానున్నారని అయన మరుక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా ఇళ్లును అందిస్తామన్నారు. చంద్రబాబు మరల అధికారంలోకి వస్తే పాతరోజులు పునరావృతం అవుతాయని దీనిని దృష్టిలో ఉంచుకుని బాబును రాజకీయంగా భూస్థాపితం చేయాలన్నారు. బాబు ఎన్ని నీచరాజకీయాలు చేసిన ప్రజలు జగన్ వెంటే ఉన్నారని దీనిని బాబు గుర్తెరగాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిరెడ్డి, బిసి సంఘ అధ్యక్షుడు పాత్రుడు, రాష్ట్ర అదనపు కార్యదర్శులు మెల్లి అప్పారావు, పేర్ల విజయచంద్ర, ఎన్. కృష్ణరాజుతోపాటు తూర్పు నియోజకవర్గ వార్డు అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ధి

### జగనన్న సీఎం కావాలని ఎదురుచూస్తున్న మత్స్యకారులు



అచ్యుతాపురం : జగనన్న ముఖ్యమంత్రి అయితె నవరత్నాలతో ప్రతి ఇంటికి సంవత్సరానికి లక్ష నుండి 5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు వి రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. గురవారం పూడిమడక శివారు జాలరిపాలెం గ్రామంలో కన్నబాబురాజు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) తో కలిసి ఇంటింటికి వెళ్లి నవరత్నాల పథకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు .కన్నబాబురాజుకు అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు .ఈ సందర్భంగా కన్నబాబురాజు మాట్లాడుతూ జగనన్న సీఎం కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు .చంద్రబాబు పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అద్యక్షులు లాలం రాంబాబు (రాము), నర్మాల కుమార్ ,ద్వారపురెడ్డి బాబ్జి , దేశంశెట్టి శంకర్, వాసుపల్లి శ్రీనివాసురావు , చేపల శ్రీరాములు, పోలవరపు పారునాయుడు ,బలిరెడ్డి శ్రీను ,లాలం వాసు ,రాజాన విజయ్ ,గంగిరి రవి ,సూరాడ ధనరాజు అదిక సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

# కామాంధుడికి కఠిన శిక్ష

## 13 ఏళ్లు జైలు ...ఇనుప కర్రతో 12 దెబ్బలు విధించిన కోర్టు

12 ఏళ్ల బాలికపై అత్యాచారం లైంగిక దాడికి పాల్పడినందుకు భారత్‌కు చెందిన 31 ఏళ్ల వ్యక్తికి 13 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ సింగపూరు కోర్టు తీర్పు వెల్లడించింది. అంతేకాదు ఇనుము కర్రతో 12 దెబ్బలు కూడా కొట్టాలని తీర్పులో పేర్కొంది.

భారత్‌కు చెందిన ఉదయకుమార్ దక్షిణామూర్తి సింగపూర్‌లో ఓ చిన్న షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఓ 12 ఏళ్ల బాలికను పరిచయం చేసుకుని ఆమెకు బహుమతులు ఇచ్చాడు. బయట ప్రపంచానికి తన భార్యగా పరిచయం చేసుకున్నాడు.

భార్యగా చెప్పుకుని ఆ చిన్నారిని లొంగదీసుకున్నాడు. మూడునెలలకు పైగా ఆమెపై లైంగికంగా దాడి చేసి అత్యాచారానికి పాల్పడే వాడని స్థానిక పత్రికలు కథనాలు ప్రచురించాయి.

ఇక ఉదయ్‌కుమార్‌పై మరో నాలుగు ఛార్జి షీట్లు దాఖలయ్యాయి. ఈ చార్జిషీట్లపై సింగపూర్‌లోని హైకోర్టు విచారణ చేసింది. ఈ ఘటన 2016లో సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్య చోటుచేసుకుంది. అయితే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అది కూడా ఉదయ్ కుమార్ సంబంధం నెరుపుతున్న మరో యువతి ఉదయ్ ఫోన్‌లో 12 ఏళ్ల బాలికకు సంబంధించిన నగ్న వీడియో ఉండటంతో ఆయన్ను ప్రశ్నించింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వ్యవహారం బయటపడింది. సెక్స్ నేర్పిస్తానని మాయమాటలు చెప్పి లైంగిక దాడి ఈ కేసును విచారణ చేసిన జడ్జి పాంగ్ ఖాంగ్ చౌ... మైనర్ బాలికను ఉదయ్ కుమార్ లొంగదీసుకున్నాడని, ఆమె అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుని లైంగికంగా దాడికి పాల్పడ్డాడని అభిప్రాయపడ్డారు. చిన్నారి జీవితాన్ని నాశనం చేసిన ఈ వ్యక్తికి 13 ఏళ్లు పాటు జైలు శిక్ష విధిస్తున్నట్లు తన తీర్పులో పేర్కొన్నారు. తనతో సెక్స్‌లో పాల్గొనాలని 12ఏళ్ల బాలికతో ఉదయ్‌కుమార్ చెప్పగా...తనకు సెక్స్ అంటే ఏమిటో తెలియదని చిన్నారి చెప్పినట్లు చార్జిషీటులో పోలీసులు పేర్కొన్నారు.



సెక్స్ అంటే ఏమిటో నేర్పిస్తానని చెప్పి బాలికపై లైంగిక దాడి చేశారని పోలీసులు వెల్లడించారు. కోరిక తీర్చుకునేందుకు చిన్నారికి బొమ్మలు, ఐస్ క్రీములు ఎర రెండు సార్లు చిన్నారిపై లైంగికంగా దాడి చేయాలని భావించినప్పటికీ అది సాధ్యం కాలేదని ఆ తర్వాత బహుమతులు ఇచ్చి చిన్నగా బాలికను లొంగదీసుకున్నట్లు ఉదయ్ కుమర్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ చిన్నారితో లైంగికంగా కలిసిన తర్వాత ఆమెకు ఎలాంటి బహమతులు ఇచ్చేవాడు కాదని పోలీసుల విచారణలో తేలినట్టు లాయరు న్యాయస్థానానికి వెల్లడించారు. తన తొలిపరిచయం తర్వాత బాలికతో చాటింగ్ చేసేవాడని చెప్పిన పోలీసులు ఆ తర్వాత అమ్మాయి నగ్న వీడియోలు ఫొటోలు తనకు పంపాల్సిందిగా కోరేవాడని వెల్లడించారు. ఇందుకు బాలిక ఒప్పుకోకపోవడంతో తను పనిచేసే షాపులో ఐస్‌క్రీములు, ఇతర బొమ్మలు ఉచితంగా ఇచ్చేవాడని పోలీసులు పేర్కొన్నారు. ఇలా ఆ బాలికను మచ్చిక చేసుకుని తనపై లైంగికంగా దాడి చేసినట్లు పోలీసుల విచారణలో ఉదయ్ కుమార్ ఒప్పుకున్నట్లు న్యాయవాది న్యాయస్థానానికి వివరించారు.

# క్షణికావేశంతో జీవితం నాశనం...!

హైదరాబాద్ : అనుమానం పెనుభూతం అంటారు. ఎదుటి వాడిమీద అనుమానం అనేదే రాకూడదు. అనుమానం అనే విత్తనం నాటుకుంటే క్షణాల్లో అది మహావృక్షంగా మారిపోతుంది. ఇదే అనుమానం స్నేహితులు, బంధువుల విషయంలో అనుమానం తలెత్తితే నివృత్తి అయ్యే అవకాశాలు లేకపోలేదు. కాని సొంత భార్య విషయంలో అనుమానం మొదలైతే దాని పర్యావసానాలు మాత్రం చాలా దురుణంగా ఉంటాయి. చిన్న అనుమానం పూడ్చుకోలేని అగాధం లోకి నెట్టివేయబడుతుంది. పాత రోజుల్లో, ప్రవర్తన మీద, ఎదుటి వ్యక్తుల మీద మాత్రమే అనుమానాలు వ్యక్తం అవుతుండేవి. సాంకేతికత పెరిగిపోయిన ప్రస్తుత తరుణంలో అనుమానం పలు రూపాల్లో మానవ సంబంధాలపై దాడి చేస్తోంది.

స్మార్ట్ ఫోన్లు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతూ జీవిత కాల విషాదాన్ని మిగిల్చుతున్నాయి. సంతానం ఉన్న కుటుంబాలైతే అనుమానమనే పిశాచానికి పిల్లలు అనాథలుగా మారే సందర్భాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా భార్య వాట్సప్ కు వచ్చిన ఓ మెస్సేజ్ ను చదివిన భర్త అవాక్కయ్యాడు. ఏంటని నిలదీసిన పాపానికి సదరు భార్యామణి ఇంట్లోనుండి వెళ్లి పోయింది. ఈ వరుస సంఘటనలకు కలత చెందిన సదరు భర్త మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వారి సంతానం అనాదగా మారిపోయింది. ఇతకీ సెల్ ఫోన్ వాట్సప్ పెట్టిన చిచ్చు ఎక్కడ, ఎలా జరిగింది.? తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..!!

ప్రేమించి పెళ్లిచేసుకున్న భార్య ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోవడంతో భర్త మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. కన్నతల్లి వెళ్లిపోవడం, తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో అభం శుభం తెలియని చిన్నారి ఏడుస్తుండడంతో స్థానికులు చేరదీశారు. కడప జిల్లా, ఊటూరు మండలం, డొంగూరు గ్రామానికి చెందిన ఎర్రగోను మల్లికార్జున్‌రెడ్డి కుమారుడు ఇరవై ఆరేళ్ల చరణ్‌రెడ్డి, విజయవాడకు చెందిన పావనిరెడ్డి ప్రేమించుకుని పెద్దలకు తెలియకుండా పెళ్లిచేసుకున్నారు. చేసుకుంది ప్రేమ వివాహం..! వైవిహిక జీవితంలో చిచ్చు పెట్టిన వాట్సాప్...!! ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న చరణ్‌రెడ్డి కుటుంబంతో కలిసి నాలుగు సంవత్సరాలుగా చింతల్ పద్మానగర్ ఫేజ్-2లో నివసిస్తున్నాడు. వీరికి ఏడాదిన్నర వయస్సుగల బాబు ఉన్నాడు. మూడు రోజుల క్రితం భార్య పావనిరెడ్డికి ఓ వ్యక్తి నుంచి వచ్చిన 'ఐ లవ్ యూ' మెసేజ్‌ను చరణ్‌రెడ్డి చూసి ఆమెను అడగగా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.




కుమారుడిని భర్త వద్ద వదిలేసి వెళ్లిపోయింది. మనస్తాపం చెందిన చరణ్‌రెడ్డి గురువారం రాత్రి కుమారుడిని నిద్రపుచ్చి ఇంట్లో ఐరన్ రాడ్డుకు చీరతో ఉరేసుకున్నాడు. భార్యకు ఐలవ్ యూ మెస్సేజ్..! ఖంగు తిన్న భర్త..! ఆత్మహత్య..!! శుక్రవారం తెల్లవారు జామున బాలుడు ఏడుస్తుండడంతో పక్కింటి వారు తలుపులు కొట్టగా తీయలేదు. కిటికీలో నుంచి చూడగా చరణ్‌రెడ్డి ఉరేసుకొని కనిపించడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. తల్లి వెళ్లిపోవడం, తండ్రి మృతిచెందడంతో బాలుడు అనాథగా మారి దిక్కులు చూస్తుండడం పలువురికి కంట తడి పెట్టించింది.

# ఈ ఏడాది వృద్ధి 7.3 శాతం ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వ ృద్ధి రేటు 7.3 శాతంగా ఉంటుందని ప్రపంచబ్యాంక్ అంచనావేస్తున్నది. ఆ తర్వాతి రెండు ఆర్థిక సంవత్సరాల్లో సరాసరిగా వ ృద్ధి 7.5 శాతంగా ఉంటుందని తెలిపింది. పెట్టుబడులు, వినియోగంతో పెరుగుదలే దీనికి కారణమని బ్యాంక్ విశ్లేషించింది. అంతేకాక వేగంగా అభివ ృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ కొనసాగనున్నదని పేర్కొంది. ఇదే సమయంలో పొరుగు దేశమైన చైనా వ ృద్ధిరేటు 6.2 శాతంగా ఉంటుందని వరల్డ్ బ్యాంక్ అంచనావేస్తున్నది. 2021లో మాత్రం ఇంకా తగ్గి 6 శాతానికి పరిమితం కానున్నదని 2019 సంవత్సరానికిగాను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతేడాది విషయానికి వస్తే చైనా 6.5 శాతం వ ృద్ధిని అంచనావేస్తున్న ప్రపంచ బ్యాంక్..ఇదే భారత్ 7.3 శాతంగా ఉండనున్నదని తెలిపింది.

పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులకు లోనవడంతో 2017లో దేశ వ ృద్ధి 6.7 శాతానికి పరిమితం కాగా, ఇదే సమయంలో చైనా 6.9 శాతం నమోదు చేసుకున్నది. దేశీయ వ ృద్ధిలో గతేడాది భారత కంటే చైనా ముందుందని, అయితే ఈ ఏడాది మాత్రం ఆ దేశ వ ృద్ధి మందగిస్తున్నది అంచనావేస్తున్నది. ప్రస్తుతానికి అత్యధిక వ ృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత్..భవిష్యత్తుల్లోనే ఇదే జోరు కొనసాగనున్నదని వరల్డ్ బ్యాంక్ ప్రాస్‌పెక్ట్ గ్రూపు డైరెక్టర్ అయాన్ కోస్ తెలిపారు. వినియోగంలో పెరుగుదల, పెట్టుబడులు భారీగా పుంజుకోవడంతో ఈ ఏడాది వ ృద్ధి 7.5 శాతానికి ఎగబాకనున్నని చెప్పారు. దేశవ్యాప్తంగా డిమాండ్ ఊపందుకోవడం, నిర్మాణాత్మక సంస్కరణలకు పెద్దపీట వేయడంలోభాగంగా అమలులోకి తెచ్చిన జీఎస్టీ, బ్యాంకులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారీ స్థాయిలో నిధుల కేటాయించడం కూడా ఆర్థిక వ ృద్ధి మరింత పరుగులు పెట్టనున్నదని తెలిపింది.

దీనికితోడు ప్రైవేట్ వినిమయం పెరుగుతుండటం, పెట్టుబడులను ఆకట్టుకోవడానికి ఇటీవల ప్రవేశపెట్టిన పాలసీ నిర్ణయాలు పరోక్షంగా దోహదం చేశాయని, ముఖ్యంగా వచ్చే ఏడాది జీడీపీలో కరెంట్ ఖాతాలోటు(క్యాడ్) 2.6 శాతానికి పరిమితంకానున్నదని వెల్లడించింది.

## దళితులపై అసభ్య వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే చింతమనేనిపై ఆగ్రహ జ్వాలలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే చింతమనేని .ప్రభాకర్ దళితుల పట్ల అసభ్యకరముగా మాట్లాడుతూ, దళితులను కించపరుస్తూ దళితులు రాజకీయంగా పనికిరారని వ్యంగ్యమైన పదజాలముతో మాట్లాడిన వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్లమెంటరీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు శ్రీ శెట్టిబత్తుల.కుమార్ రాజా అధ్వర్యంలో దళిత నాయకులు, కార్యకర్తలు స్థానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహనికి ముందుగా పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. అనంతరం మానవహారముగా ఏర్పడి ధర్నా చేసారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తాడి.సత్యనారాయణ, దడాల.సతీష్, తాటిపాక.కృష్ణ, బత్తుల. రవికుమార్, పలివెల.కొండబాబు, కాంగ్రెకోట. రాజు, ఉప్పాడ.సత్యనారాయణ, పలివెల. లోవరాజు, ఇండుగబల్లి. సత్తిబాబు, తాటిపాక .శ్రీను, దడాల.రాము, పోతప్రగడ.నాగార్జున, రాయి. శ్రీను, ముఖేష్, చంటి, రాజు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమీత్ షా మీటింగ్‌కు తరలి వెళ్ళిన కార్యకర్తలు

అన్నవరం: తూ.గో.జిల్లా గురువారం రాజమండ్రిలో బిజేపి అద్యక్షులు అమిత్ షా ముఖ్యఅతిదిగా పాల్గోన్న బిజేపి మీటింగ్ కి అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి తొలి పాంచాల వద్ద నుండి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమానికి శంఖవరం మండలం కాకినాడ పార్లమెంటరీ మీడియా కో కన్వీనర్ మరియు శంఖవరం మండల ప్రదాన కార్యదర్శి పడాల నాగు.గొర్లి రాజబాబు అద్వర్యంలో దాదాపు ముప్పై మంది హాజరయ్యారు.ఈ సమావేశానికి హాజరై కార్యక్రమంలో పాల్గోన్న ప్రతి ఒక్కరికీ పడాల.నాగు,గొర్లి.రాజబాబు,బాలిపిల్లి. చక్రి కృతజ్ఞతలు తేలిపారు. అదేవిదంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి కన్వీనర్ చిలుకూరి.రామ్‌కుమర్ అద్వర్యంలో కూడా కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల ప్రదానకార్యదర్శి బాలిపిల్లి చక్రి. సప్పా మణికంఠ. శర్మ.రాజకూమర్. తదితరులు పాల్గోన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవయ్య

అన్నవరం.: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి.రాఘవయ్య శ్రీ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వరుపుల. తమ్మయ్యబాబు, బండారు.రాంబాబు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యా సంస్థలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం :స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో గురువారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన తెలుగుతల్లి వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు మాతృభాష గొప్పతనం గురించి వివరించారు. పలువురు విద్యార్థులు మాతృభాషపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మాతృభాష గొప్పతనాన్ని వివరించారు. మానవుడు పుట్టిన తరువాత సహజంగా, మొదటిగా నేర్చుకుని మాట్లాడగలిగే భాషను మాతృభాషా అంటారన్నారు. కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి వైశ్యసంఘ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



అమలాపురం,: అమలాపురం శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి వైశ్యసంఘ 2019-21 సంవత్సరాలకు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం క్షపచ్చగోళ్ళ జనార్ధనరావు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా నంబూరి మూర్తి, కార్యదర్శిగా వరదాసూరిబాబు, కోశాధికారిగా తటవర్తి బంగారంలచే ముఖ్యఅతిగా పాల్గొన్న తూ..గో..జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల మాణిఖ్యలరావు(జిల్లా) పమాణస్వీకారం చేయించారు. మరో మఖ్యఅతిధి రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ మాజీ కార్యదర్శి కొల్లూరి చినబాబు, గౌరవ సలహామండలి చేత, ఆర్యవైశ్య మహాసభ మాజీ కార్యదర్శి ప్రగళ్ళపాటి కనకరాజు ఉపాధ్యక్షులచేత, కాకినాడ అర్బన్‌జిల్లా ఆర్యవైశ్యసంఘం మాజీ అధ్యక్షులు పెద్ది రత్నాజీ సహయకార్యదర్శులుచే, సబ్ కమిటీ చైర్మన్‌ల చేత జిల్లా ఆర్యవైశ్యజిల్లా కమిటి కార్యదర్శి కంచర్ల బాబి, నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లచేత ప్రమాణస్వీకారం చేయించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్యసంగ కోశాధికారి కంచర్ల చినభద్రరావు, జోనల్ చైర్మన్ కుసుమంచి పాపారావు, మాజీ అధ్యక్షులు పల్లపోతుల బంగారం, పేరూరి కృష్ణ, లక్కింశెట్టి బాబులు, పోలిశెట్టి సురిబాబు,పట్నాల దత్తత్రేయ,లు పాల్గోన్నారు. అనంతరం ప్రమాణస్వీకారం చేసిన నంబూరి మూర్తి, వరదాసూరి బాబులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అందుతో కలుపుకోని ముందుకు నడుస్తామని ఆవిధంగా అందరి సహకరించాలని కోరారు.ముందుగా స్థానిక పొట్టిశ్రీరాములు సర్కులర్ బజార్ లో ఉన్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం గడియార స్థంభం కూడలిలో ఉన్న జాతి పిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులతో పాటు ఆర్యవైశ్యులందరు పాదయాత్రగా సభాస్థలికి చేరుకొని అనంతరం జరిగిరిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నాయకులను పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు నగర ప్రముఖులతో పాటు వాసవి క్లబ్స్ కోనసీమ, కోనసీమ వనిత, కోనసీమ ఈ క్లబ్, అమలాపురం వాసవి క్లబ్, గోల్డెన్ వనిత వాసవి క్లబ్ లకు చెందిన నాయకులు మరియు సభ్యులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమర జీవులైన జవానులకు నివాళులు అర్పిస్తూ కవోత్తులు వెలిగించి 2నిముషాలపాటు మౌనంపాటించారు. అనంతరం కామాక్షిపీఠంలోని పిల్లలకు బోజనీలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వంకాయల కాశీ, యండూరి నాగేశ్వరరావు, సూలు కృష్ణ, శ్రీకాకోళపు విరబాబు, కాళ్ళకూరి బుజ్జి,నంబూరి నానాజి, నంబూరి సుదర్శన్,పచ్చగోళ్ళ సోమరాజు, పచ్చిగోళ్ళ రాజా, ఎస్.ఆర్.ఎస్. కొల్లూరి, పాబోలు రాజాలు పాల్గొనగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను పలువురు ప్రముఖులు పూలమాలుతో సత్కరించారు.


### శాస్త్రోక్తంగా లక్ష తులసి పూజ

రావులపాలెం : రావులపాలెం గ్రామంలో ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి, షిర్డిసాయి బాబా వార్ల ఆలయంలో 12 వ వార్షికోత్సవ మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవమూర్తి, పవన్‌కుమార్‌ల బ్రహ్మత్వంలో, వేద పండితులు గురువారం సంకల్పం, విశ్వక్సేనపూజ, అభిషేకములు, లక్ష తులసి పూజ, అశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులచే శాస్త్రోక్తముగా, బాబా వార్కి పాలాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, చిన్నకెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, కర్రి రెడ్డియ్య, బాబి, భూపాల్‌రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



రావులపాలెం : వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తుందని ఎమ్‌పిపి కోట చెల్లయ్య అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ సుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, ఎస్‌ఎమ్‌సి సభ్యులు నందం వీర వెంకట సత్యనారాయణ, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి, సిఆర్‌సి విద్యా డైరెక్టర్ సిహెచ్. కనికిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ మాతృ భాష అయిన తెలుగును విశ్మరించరాదని, అన్ని భాషలతోపాటు తెలుగును ప్రత్యేకంగా నేర్చుకోవాలని, నేటి పిల్లలకు అస్సలు తెలుగు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా తెలుగు భాషను అలవర్చుకోవాలని తెలుగు వారందరూ తెలుగులోనే మాట్లాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ వల్ల నేటి పిల్లలు తెలుగును పూర్తి మర్చిపోతున్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే అన్ని వ్యవహారాలు అందరికి అర్ధమయ్యే రీతిలో నిర్వహించాలని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్ధులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా భీమిలి రాజకీయ ముఖచిత్రం



- రోజు రోజుకూ మారుతున్న రాజకీయ సిత్రాలు
- ఒకే ఒరలోకి రెండు కత్తులు ?
- భీమిలి పట్టాం కోసం గంటా, అవంతి పోటాపోటీ
- గంటా కీలక అనుచరులు అవంతి గూటికి..
- సరికొత్త ప్రణాళికలతో అవంతి వ్యూహం

మధురవాడ, సార్వత్రిక ఎన్నికల కాలం దగ్గర పడడంతో విశాఖ లో రాజకీయ ముఖ్య చిత్రం రసవత్తరంగా మారింది.విశాఖ నగరానికి దగ్గర ల్లో ఉన్న భీమిలీ నియోజకవర్గం ఎంతో ప్రాముఖ్యం సంచరించుకుంది.ఈ నియోజకవర్గం నుండి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు,మరోప్రక్క అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసురావు ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఇద్దరు ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి భీమిలీ నియోజకవర్గం విషయంలో పోటీపడుతున్నారు.ఎలాగైనా వారికి ఆ నియోజకవర్గం లో ఎమ్మెల్యే సీటు దక్కే విధంగా రాజకీయంగా పావులు కదుపుతున్నారు.

ఇటీవలే అనకాపల్లి ఎంపీ ముత్తం శెట్టి శ్రీనువాసురావు వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వైకాపా అధినేత జగన్ సమక్షంలో చేరి భీమిలి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న జిల్లా మంత్రి గంటా శ్రీనివాసరావు 1999 లో రాజకీయ అరంగేట్రం చేసిన అతను పోటీ చేసిన స్థానాలలో రెండోసారి ఎక్కడ పోటీ చేయలేదు ఇంట వరకు ఓటమి చవిచూడలేదు. ఈ సారి అయన అవంతి శ్రీనువాసురావు కి గట్టి పోటీ ఇవ్వాలని భీమిలీ నుంచే పోటీ చేయాలని టీడీపీ అధిష్టానం సూచించింది. అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసురావు నుండి భీమిలీ నియోజకవర్గం విషయంలో గట్టి పోటీ ఎదురు అవుతున్నది.ఈసారి భీమిలీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి కావలన్నదే ముత్తం శెట్టి ఆలోచన ఉన్నట్లు సమాచారం.

ఈ దిశగా ఆయన 2019 ఎన్నికలకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు, భీమిలీ నియోజకవర్గం లో మహామహులు గత శాసనసభ ఎన్నికల్లో నిలబడ్డారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విశాఖ తో పాటు విజయనగరం చెందిన పార్లమెంట్ ఓటర్లు కూడా ఈ భీమిలీ నియోజక వర్గం లో ఉన్నారు. రెండు పార్లమెంట్ స్థానాలను కూడా ఇక్కడ ఓటర్లు ప్రభావితం చేస్తున్నారు.రాజకీయల్లో ఎన్టీఆర్ ప్రభంజనం రావడంతో కాంగ్రెస్ కంచుకోట గా ఉన్న భీమిలీ తెలుగుదేశం పార్టీ వశమైంది.

ఇక్కడ ఎమ్మెల్యే గా గతంలో గెలిచిన అప్పల నరసింహారాజు మంత్రిగా కొనసాగారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి రింగ్ మాస్టర్ గా ఉన్న గంటా శ్రీనివాసరావు కూడా చంద్రబాబు క్యాబినెట్ లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గా కొనసాగుతున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యే గా గెలిచిన అవంతి శ్రీనివాసరావు తనదైన ముద్రను ప్రజల్లో చిరస్థాయిగా వేశారు.ఈ నియోజకవర్గం లో గంటా శ్రీనివాసరావు గెలవడానికి సహకరించారు.

టీడీపీ పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు అనకాపల్లి లో ఎంపీ గా పోటీ చేసి తన సత్తాను చాటిచెప్పారు. 2019 లో వస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆరు నూరైన భీమిలీ నియోజకవర్గం నుంచే అసెంబ్లీ కి పోటీ చేయడానికి కృత నిత్యంతో ఉన్నారు. వాస్తవం గా అయితే పార్టీ శ్రేణుల్లో, భీమిలీ నియోజక ప్రజల్లో మంత్రి గంటా శ్రీనివాసరావు పై కొంత వ్యతిరేకత రావడం తో నియోజకవర్గ పరిధిలో ఉన్న 4,5 వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పుడు అవంతి గూటికి చేరుతున్నట్లు సమాచారం. అవంతి భీమిలీ నియోజకవర్గ టిడిపి కొంతమంది నాయకులు అప్పుడే అవంతి వైపు వలసలు మొదలుపెట్టేశారు.

దీంతో గంటా కు భారీ షాక్ తగిలినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఇప్పటికే గంటా శ్రీనివాసరావు భీమిలీ నియోజకవర్గం లో కార్యకర్తలతో కలసి ఈ మధ్య ఎప్పుడు లేని వరుస సమావేశాలు నిర్వహిస్తూ తన అసంతృప్తిని తెలియజేసారు. వందల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేస్తే భీమిలీ నియోజకవర్గం లో ఓడిపోవడం ఏమిటని కార్యకర్తల సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.

1999 లో గంటా శ్రీనివాసరావు అనకాపల్లి ఎంపీ గా గెలిచారు.2004 లో చోడవరం టీడీపీ ఎమ్మెల్యే గా,2009 లో ప్రజారాజ్యం అనకాపల్లి ఎమ్మెల్యే గా,2014 లో టిడిపి భీమిలీ ఎమ్మెల్యే గా గెలుపొందారు.ఆయన రెండుసార్లు మంత్రిగా పనిచేసి అనుభవం ఉంది. ఏది ఏమైనా మరో రెండు నెలల్లో భీమిలి కోటాకు రాజు ఎవరో తేలిపోనుంది.

### అవంతి గూటికి 4,5 వార్డుల టీడీపీ శ్రేణులు... ఇందులో నిజమెంత...

వైకాపా భీమిలీ సమన్వయ కర్త, అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్ టీడీపీ నుంచి వైస్సార్ సీపీ లో చేరడంతో ఒక్కసారిగా భీమిలి రాజకీయం వేడెక్కింది, భీమిలి నుంచి మంత్రి గంటా తో పోటీకి సై అనడంతో టీడీపీ కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు, వైస్సార్ సీపీ భీమిలి సమన్వయకర్తగా అవంతి అప్పుడే తన ప్రత్యర్థి గంటా పై కొత్త,కొత్త వ్యూహాలను రచిస్తున్నారు.ఇద్దరు హేమ హేమీలు మధ్య పోరుకావడంతో ఈ నియోజకర్గం ఆసక్తిగా మారింది,ఇక మధురవాడ 4 ,5 వార్డుల పరిస్థితికి వస్తే టీడీపీ శ్రేణుల్లో కొంత మంది అవంతి వెంట నడిచే అవకాశం ఎక్కువగానే ఉంది.

ఈ మధ్య కాలం లో టీడీపీ నాయకుల మధ్య విభేదాలు ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి . ఎప్పటి నుంచో టీడీపీ జండా మోసిన నాయకులూ కార్యకర్తలు సైతం ఈసారి పార్టీకి దూరం కావడం కాయం అనే ఊహాగానాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడం కొంత మంది టీడీపీ శ్రేణులు ఆవేదన చెందుతున్నారు. రాబోయే ఎన్నికల కాలం మరో రెండు నెలల్లో ఉండడంతో ఎటువైపు వెళ్లాలా అని తలమునకలు అవుతున్నారు. అలాగే గంటా, అవంతి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ నియోజకవర్గంలో తమ పట్టు సాధించడానికి అన్ని మార్గాలలో ప్రయత్నాలు సాగిస్తున్నారు.

## విశాఖ విమానాశ్రయంలో మహేంద్రసింగ్ ధోనీకి ఘన స్వాగతం



విశాఖ సిటీః విశాఖ వేదికగా ఈ నెల 24న జరగనున్న టీ-20 క్రికెట్ మ్యాచ్‌లో ఆడేందుకు ప్రముఖ క్రికెటర్, ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ విశాఖ విమానాశ్రయానికి గురువారం ఎయిరిండియా విమానంలో మధ్యాహ్నం రాయపూర్ నుండి విశాఖకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ధోనీ అభిమానులు తమ అభిమాన క్రికెటర్‌ను చూసేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు. ధోనీకి స్వాగతం పలికిన వారిలో నగరానికి చెందిన పూజారి ఉదయకుమార్, నీలి రవి, సూరా జగన్, పప్పల వరాహ నరసింహం (పోలీసు భయ్యా), కందుల రాజశేఖర్, గోవింద రెడ్డి, తదితర క్రికెట్ అభిమానులు ఉన్నారు.

## మరో ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన తెదేపా

అమరావతి: కడప జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల నేతలతో తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్ష ముగిసింది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నేతలతో చంద్రబాబు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తొలుత రాజంపేట అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడును ప్రకటించారు. అనంతరం పీలేరు అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరుడు కిశోర్‌కుమార్ రెడ్డి, రాయచోటి అభ్యర్థిగా రమేశ్‌కుమార్ రెడ్డి, పుంగనూరు అభ్యర్థిగా అనూషరెడ్డి పేర్లను సమావేశంలోనే సీఎం ఖరారు చేశారు. తంబళ్లపల్లి అభ్యర్థి విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈస్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా శంకర్‌యాదవ్ ఉన్నారు. మిగతా అభ్యర్థుల విషయంలో వారంలోపు నిర్ణయం తీసుకుంటానని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. ఐవీఆర్‌ఎస్ ద్వారా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ, వివిధ సర్వేల ఫలితాలు, స్థానిక పరిస్థితులు, రాజకీయ అవసరాలు, సామాజిక సమీకరణల్ని బేరీజు వేసుకుని ఆయన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నారు. మరోవైపు కడప పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల నేతలతోనూ సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. కడప జిల్లా మైదుకూరు టికెట్‌ను తనకు కేటాయించాలని కోరుతూ మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి చంద్రబాబును కలిశారు. అదే సీటు కోసం తితిదే ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ కూడా పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. కడప, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష పూర్తయిన తర్వాత కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజవర్గాల నేతలతో చంద్రబాబు సమావేశం కానున్నారు.



అనూషరెడ్డి (పుంగనూరు)



రమేశ్‌రెడ్డి (రాయచోటి)



నల్లారి కిశోర్ (పీలేరు)




### ఎన్‌టిఎస్ఇలో

## శ్రీచైతన్య ఆల్‌టైమ్ రికార్డు



విశాఖపట్నంః కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్‌సిఇఆర్‌టి వారి ఆధ్వర్యంలో నవంబర్ 4న నిర్వహించిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2019 ఫస్ట్ లెవెల్ ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, ఉత్తరాంధ్ర జోన్ నుంచి 32 మంది విద్యార్థులు అర్హత సాధించారు. టాప్ 10 ర్యాంకులతో సంచలనం సృష్టించారు. వీరిలో ఒక్క విశాఖపట్నం సిటీ నుండే 20 మంది శ్రీచైతన్య విద్యార్థులు ఎంపికయి, విశాఖఫట్నంలో మరే ఇతర విద్యా సంస్థలకి సాధ్యం కాని రీతిలో ఇంతటి అద్భుత విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుండి 139 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, అలాగే రాష్ట్ర స్థాయి ఓపెన్ కేటగిరీలలో 10 లోపు ర్యాంకులతో మొత్తం 13 ర్యాంకులు సాధించి చరిత్రను తిరగ రాశారని శ్రీచైతన్య స్కూల్స్, అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ బిఎస్ రావు మాట్లాడుతూ ఈ ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, వైజాగ్ జోన్ రాష్ట్రంలోనే నెం. 1 స్థానాన్ని నిలబెట్టుకున్నదని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం ద్వారా ఇంతటి ఘన విజయాన్ని సాధించగలుగుతున్నామన్నారు.

శ్రీచైతన్య స్కూల్ రామ్‌నగర్ బ్రాంచిలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ఉత్తరాంధ్ర ఎజిఎం ఎంవి సురేష్ సెలక్షన్స్ సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ అభినందన సభలో విశాఖపట్నం రీజనల్ ఇన్‌ఛార్జి ఆశిబాబు, ప్రిన్సిపాల్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com